నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
శుక్రవారం | అక్టోబర్ 20, 2023 | www.navatelangana.com

'చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు రావాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు రావాలని కోరుతూ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లికి బంగారు బోనం సమర్పించినట్లు సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు విక్రమ్ కుమార్ యాదవ్, మారమోని శ్రీశైలం యాదవ్, గోపాలకృష్ణ చౌదరి, గౌరీ శంకర్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, శ్రీష, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



కోఠి సుల్తాన్ బజార్ మెటర్నటీ ఆస్పత్రిలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అన్ని వసతులతో సిద్ధం చేయాలి



- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్
- డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను (డీ.ఆర్.సీ) అన్ని వసతులతో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఉప ఎన్నికల అధికారి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ లతో కలిసి నగరంలోని పలు నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మొదటగా ఎల్బీస్టేడియంలోని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి డి.ఆర్.సి లను సందర్శించి ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన డీ.ఆర్.సి కేంద్రాన్ని ఏవీ కాలేజీలో ఏర్పాటుకు ప్రతిపాదించారు. నిజాం కాలేజీలో ఏర్పాటు చేసే చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల డీఆర్సీలను సందర్శించి ఏమైనా మరమ్మతులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గోషామహల్ నియోజకవర్గానికి కోటి ఉమెన్స్ కాలేజ్ లో డి.ఆర్.సి కేంద్రం, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసే చార్మినార్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయంలో ఏర్పాటు చేసే యాకత్ పుర నియోజకవర్గం డి.ఆర్.సి కేంద్రాలను తనిఖీ చేశారు. జే.ఎన్.టీ.యూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటుచేసే నాంపల్లి నియోజకవర్గ డీ.ఆర్.సీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ మాసబ్ ట్యాంక్ లో ఏర్పాటు చేసే కార్వాన్ నియోజకవర్గం డీ.ఆర్.సీ, సాంకేతిక విద్య భవన్‌లో ఏర్పాటు చేసే బహదూర్ పుర నియోజకవర్గం డీ.ఆర్.సీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా ఈవీఎంలను భద్రపరిచే కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ.వీ.ఎం లను భద్రపరిచే భవనాలలో ఏవైనా మరమ్మతులు ఉంటే త్వరగా పూర్తిచేసి డీ.ఆర్.సీ కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలను 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్‌ను కోరారు.

నిరుద్యోగులను విస్మరించిన పార్టీలను చిత్తుగా ఓడిస్తాం



- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగులను పూర్తిగా విస్మరించాయని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. ఆ పార్టీలు విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి ఊసే లేదని ధ్వజ మెత్తారు. నిరుద్యోగులను విస్మరించిన పార్టీలను చిత్తుగా ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. గురువారం కాచి గూడ అభినందన్ గ్రాండ్ హోటల్లో బీసీ సంక్షేమ సం ఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీలా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో బీసీ సంఘాలు నిరుద్యోగుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇచ్చాయని ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం ఏ పార్టీ కూడా నిరుద్యోగులను పట్టించుకోవటం లేదన్నారు. బీఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీలు మ్యానిఫెస్టోలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో స్పష్టం చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, టీచర్ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేసి ప్రభుత్వ విద్యను కాపాడాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను విస్మరిస్తే, సహించ బోమని, ప్రజలను చైతన్య వంతం చేసి ఆయా పార్టీలను ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామ హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా భువనగిరి సాయిబాబా నూతనంగా నియమితు లయ్యారు. ఎంపి ఆర్ కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. వేలు బీసీ సం ఘాల నాయకులు కోట్ల శ్రీనివాస్ శివమ్మ నాని, శ్రీదేవి, రాజేందర్ నందగోపాల్, హేమంత్ కుమార్, శివ కృష్ణ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.





అంబర్‌పేట మునిసిపల్ గ్రౌండ్‌లో బతుకమ్మ సంబరాల అంబరాన్నంటాయి. గురువారం రాత్రి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు సందడిగా జరిగాయి. వందలాది మంది మహిళలు పాల్గొని రంగురంగుల బతుకమ్మలను తీసుకొచ్చి, ఆడి సంబరాల చేసుకున్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థినిపై లైంగిక వేధింపులు జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన

- విద్యార్థులకు రక్షణ కల్పించని వీసీ, ప్రోక్టార్ రాజీనామా చేయాలని విద్యార్థుల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

ది ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో ఓ ఎంఏ విద్యార్థిపై అర్ధరాత్రిపూట గుర్తుతెలియని వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇఫ్లూలో విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు దిగారు. క్యాంపస్‌లో విద్యార్థులకు రక్షణ కల్పించడంలో విఫలమైన వీసీ, ప్రోక్టార్లు వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇఫ్లూలో ఎం.ఏ చదువుతున్న ఓ విద్యార్థిని గురువారం రాత్రి వాకింగ్ చేస్తున్న వేళ గుర్తు తెలియని వ్యక్తులు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తోటి విద్యార్థులకు తెలుపగా వారు ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కాగా విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేసినవారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పరిపాలనా భవనం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే శుక్రవారం ఉదయం నుంచే ఆందోళన చేపట్టినా అధికారులు మాత్రం స్పందించడం లేదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సంఘటనకు కారణమైన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇఫ్లూ క్యాంపస్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఇఫ్లూకు వెళ్లి ఆందోళన విరమించాలని కోరారు.

వీసీ మిస్సింగ్ అంటూ పోస్టర్లు...

ఉదయం నుంచి రాత్రివరకు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని, వీసీ తన చాంబర్లో ఉంటే రావాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. అయితే ఎంతకు అటువైపు నుంచి స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన విద్యార్థులు వీసీ మిస్సింగ్ అంటూ ఇఫ్లూ క్యాంపస్‌లో వీసీ ఫోటోతో కూడినపోస్టర్లు వేశారు. కాగా ఈ ఆందోళనపై వివరణ కోసం ప్రయత్నించగా అధికారులు ఎవరూ అందుబాటులోకి రాలేదు.

ఇఫ్లూలో ఏంఏ ఇంగ్లీష్ చదువుతున్న ఓ విద్యార్థిని బుధవారం రాత్రి 10 గంటలకు క్యాంపస్‌ఆవరణలోనే వాకింగ్కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. సదరు విద్యార్థిని వాకింగ్ చేస్తుండగా లైటింగ్ సరిగా లేని ప్రాంతానికి రాగానే కొందరు వ్యక్తులు తనను లైంగికంగా వేధించారని సదరు విద్యార్థిని ఫిర్యాదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని బాధిత విద్యార్థిని మెడికల్ టెస్టుల కోసం గాంధీకి తరలించి అక్కడ నుంచి ఆమెను భరోసా సెంటర్ కు పంపించినట్లు ఓయూ పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. కాగా పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నా ఫుటేజీ చీకటి గా ఉందని, దీంతో ఎవరు స్పష్టంగా కనిపించడం లేదని తెలిసింది. దీనిపై పోలీసులు నిందితులను గుర్తించేందుకు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నట్లు ఓయూ ఇన్స్పెర్ ఆంజనేయులు పేర్కొన్నారు. మరొక వైపు గురువారం రోజంతా ఇఫ్లూ లోనే దర్యాప్తు చేస్తున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు దొరక్కలేదని తెలిసింది.

'దళితుడిని సీఎం చేయడమే లక్ష్యం'

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దళితుడిని సీఎం చేయడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ చెప్పారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో దళితుడిని సీఎంగా చేస్తానని ప్రగల్బాలు పలికి తానే సీఎం అయి దళితులకు తీరని అన్యాయం చేశారని ధ్వజ మెత్తారు. గురువారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థి పల్లవి సాంబయ్య వడ్డెరకు తొలి బీ-ఫారంను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్ వంటి దోపిడీ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు అత్యంత ప్రమాదకరమన్నారు. తెలంగాణలో అంబేద్కర్ సమతా రాజ్య స్థాపనే ప్రధాన లక్ష్యంతో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. సామాజిక న్యాయ సాధన కోసం రానున్న ఎన్నికల్లో డీబీపీ అభ్యర్థులకు ఓటు వేసి ఆదరించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మనువాద పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించకపోతే దళిత బహుజన జాతులకు భవిష్యత్తు లేదని, బానిసత్వం తప్పదని చెప్పారు. ఈ సమావే శంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, సుబ్బారావు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య నిపుణులకు వృత్తి నైపుణ్య శిక్షణ అవసరం



- ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ రెడ్డి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నేటి సమాజంలో అకస్మాత్తుగా వ్యాపించే వ్యాధుల పట్ల వైద్య నిపుణులకు వత్తి నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి అన్నారు. గురువారం కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎంఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పరస్పర చర్చలతో పలు వైద్య కళాశాల వైద్య నిపుణులతో గ్రూప్ డిస్కషన్లు నిర్వహించారు. వ్యాధుల వ్యాప్తి నిర్వహణలో మైక్రో బయాలజిస్టులు, ఎపిడ మీయాలజిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పూణే నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి చెందిన సైంటిస్ట్ డాక్టర్ బాబాసాహెబ్ విశ్వనాథ్, తిరుపతి ఎస్వీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ మూర్తి, ఉస్మానియా మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.ఎం శంకర్ వెంకటేష్, వీడీఆర్ ఎల్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ సుధారాణి అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ పావని హరిత సునీత అసిస్టెంట్ ప్రొఫెసర్లు సుజాత మిష, సయ్యద్ అహ్మద్ మోహిద్దిన్ వీఆర్డిఎల్ శాస్త్రవేత్తలు డాక్టర్ మొహరీన్ శ్రీనాథ్ వేముల రవి జయ సన్ సూర్య ప్రేమ్ కుమార్ రాష్ట్రంలోని వివిధ వైద్య కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

'మరాఠీలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి'



నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని కులాలకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించినట్టే మరాఠీ భాష మాట్లాడే బహుసార్ క్షత్రియ సమాజ్ కులానికి కూడా ఒక ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని బవూసర్ క్షత్రియ రంగ్రేజ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా 30 లక్షల మంది తమ కులం వారు ఉన్నారని తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ వారందరి తరపున గోషా మహల్ లో 20 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి పనిచేస్తు పేదల పక్షాన సంక్షేమం కోసం కషి చేస్తున్న దిలీప్ గణాతే కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సీఎం కేసీఆర్ కు వారు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీకి మరాఠీ మాట్లాడే 30 లక్షల మంది తమ కుల సభ్యులు అండగా ఉండి మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సమాజ్ నాయకులు జనరల్ సెక్రెటరీ రాజేష్ కుమార్ జవల్కర్, కోశాధికారి అశ్విన్ కుమార్ పతంగే, వసంత్ బాసుద్కర్, దిలీప్ గణాతే తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆరోపణలు నిరాధారమైనవి



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని బాగ్ అంబర్పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వెంకట్ రెడ్డి అన్నారు. ఆరోపణలన్నీ నిరాధారమైనవని నిరూపించుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఏ ఆలయంలోకైనా సరే వచ్చి ఆరోపణలు చేసిన వారు తనతో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. గురువారం వారు మాట్లాడుతూ బీజేపీకి గత 40 సంవత్సరాలుగా సేవలందించానని, అంబర్‌పేట్ టికెట్ ఆశించానన్నారు. పార్టీ నుంచి ఎలాంటి స్పందన లేనందు వల్లే పార్టీ మారాల్సి వచ్చిందని తెలిపారు. పార్టీలో కార్పొరేషన్ పదవి ఇచ్చానని చెబుతున్న కిషన్ రెడ్డి పార్టీలోకి తన తర్వాతే వచ్చారని చెప్పారు. 1980లో వచ్చి పార్టీ కోసం అనేక సేవలందించానని, తన తర్వాత 2004లో వచ్చిన కిషన్ రెడ్డికి టికెట్ కేటాయించారని తెలిపారు. పార్టీలో నాకు సరైన గుర్తింపు రానందు వల్లే పార్టీ మారాల్సి వచ్చిందని తెలియజేశారు. ఓడిపోయే మలక్ పేట అసెంబ్లీ సీటులో కిషన్ రెడ్డి పోటీ చేసి తనకు అంబర్ పేట టికెట్ కేటాయించాల్సిందని.. అలాకాకుండా మలక్ పేట సీట్ కేటాయించి అసెంబ్లీ టికెట్ ఇచ్చామని ఆరోపించడం కిషన్ రెడ్డికి తగదని వెంకటరెడ్డి అన్నారు. తనకు ఎలాంటి డబ్బులు అవసరం లేదని, తన వ్యాపారాలు తనకు ఉన్నాయని, తనకు డబ్బు కొదవలేదన్నారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.



ముషీరాబాద్ డివిజన్ కమలా నెహ్రూ నగర్ పార్సిగుట్ట వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని దర్శించుకుని పూజలు చేస్తున్న టీడీపీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ తలారి శ్రీకాంత్ ముదిరాజ్, అసోసియేషన్ సభ్యులు యశ్, మహి, రాము, నరేష్ తదితరులు. నవతెలంగాణ - ముషీరాబాద్

ఎస్.ఎఫ్.సి. పూర్వ ఉద్యోగుల అపూర్వ కలయిక



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

స్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ వెటరన్స్ గిల్డ్ వారు మన దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు అవుతున్న శుభ తరుణంలో గురువారం విశ్రాంత ఉద్యోగుల్లో 75 సంవత్సరాలు నిండిన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని టి. సత్యనారాయణ, సిహెచ్. వెంకట రామయ్య, కెవిఎస్. శాస్త్రి, ఎ. పి. కుమార్, ఎం. రాజశేఖర్, సి. సత్యమూర్తి, టి.పి. బారు, వి.ప్రసాదరావు, సీతారాం బాయి, శంకు, కె. సుబ్బిరెడ్డి, ఎం. వి. నాగేశ్వరరావు, డి.కిషన్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎం.వి. బ్రహ్మానందరావు అధ్యక్షత వహించగా, డాక్టర్. రాపోలు సుదర్శన్ వ్యాఖ్యాతగా వ్యవహరించి సభను జనరంజకంగా నడిపారు. కష్ణవేణి ప్రార్థనాగీతాన్ని ఆలపించారు. ఇంకా గిల్డ్ అధ్యక్షులు కె.ఎం. జయరావు, యువి ఎ. బాబు, ఆర్వీ రమణప్రసాద్, కె. హరిరాజు, కె.రాము, బి. సత్యనారాయణ, బాప నయ్య, ఆర్. సత్యనారాయణ, కాశీవిశ్వేశ్వరరావు, చెంగల్రాయులు, వి.రాంచందర్, ఓపి. గుప్త, బి. కష్ణయ్య, సత్యప్రసాద్, మరియమ్మ, మంజులత, టి. మల్కయ్య, ఇఆర్ ఎస్.రెడ్డి, ఆచార్య జి.సురేందర్ రెడ్డి, పిఎలివి. సుబ్బారావు, వి. కష్ణమోహన్, ఎం.వి. వేణుగోపాల్, షేక్ ఆజాద్, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. తమ ప్రసంగాల్లో ఎస్.ఎఫ్.సి.తో తమకున్న అనుబంధాన్ని, సంస్థ ఔన్నత్యాన్ని, సహ ఉద్యోగుల, ఉన్నతాధికారుల ఆత్మీయతను వ్యక్తం చేశారు.

తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్‌కు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎన్నికలు అక్టోబర్ 29న జరుగుతున్నాయి. ఈ ఎన్నికలలో సీఐటీయూ బలపరిచిన అభ్యర్థులు అధ్యక్షులుగా సుంకరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కె. రమావేణి, కోశాధికారిగా బి అశోక్ గురువారం జాయింట్ లేబర్ కమిషనర్ (జంట నగరాలు) లేబర్ కమిషనర్ కార్యాలయం ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్ రావు, సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ లు జూనియర్ ఆర్టిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.

సీఐటీయూ బలపరిచిన ముగ్గురు అభ్యర్థులను జూనియర్ ఆర్టిస్టులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 29వ తేదీన జరగనున్న ఎన్నికలు జూనియర్ ఆర్టిస్టుల తలరాతలు మార్చే ఎన్నికలని అన్నారు. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడుతూ అనేక సంవత్సరాల నుంచి నాయకత్వ స్థానంలో పాతుకుపోయిన స్వామి గౌడ్, వల్లభనేని అనిల్ కుమార్‌లు పైసలకు కక్కుర్తి పడి అవినీతికి పాల్పడుతూ కార్డు హోల్డర్స్‌ను కాకుండా నాన్ కార్డు హోల్డర్లను షూటింగులు పంపిస్తూ నిజమైన జూనియర్ ఆర్టిస్టుల పొట్టగొడుతున్నారని విమర్శించారు. సీఐటీయూ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కార్డు హోల్డర్లకు మాత్రమే షూటింగులు ఇప్పిస్తామని తెలియజేశారు. ఈ ఎన్నికలు మార్పునకు నాంది పలకాలని అన్నారు. కావున ప్రతి ఒక్క జూనియర్ ఆర్టిస్టు ఓటు వేసే సందర్భంగా ఆలోచించి ఓటు వేయాలని, ఒక్కసారి సీఐటీయూ బలపరిచిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రస్తుత అధ్యక్షులు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి వల్లభనేని అనిల్ కుమార్ ల దుర్మార్గాలను ఎదిరించి, పోరాడి సీఐటీయూ తెలుగు సినిమాకు సంబంధించిన 24 క్రాఫ్ట్ యూనియన్లలో ఎప్పుడు లేని విధంగా తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలను లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే విధంగా కృషి చేసిందని అన్నారు. కార్మిక శాఖ అధికారులు గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎన్నికల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

ఆరోగ్యవంతమైన బాదం ఆధారిత వంటకాలను తయారీతో నవరాత్రి..

నవతెలంగాణ-సిటీబ్యూరో



నవరాత్రులు దేశంలో పండుగ మాత్రమే కాదు, విశ్వాసం, సంప్రదాయాల వేడుక. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పండుగ ఉత్సాహభరితమైన నృత్యాలు, రంగురంగుల దుస్తులు, దుర్గా దేవి కి సామూహిక పూజల ద్వారా గుర్తించబడుతుంది. సంతోషకరమైన వేడుకల మధ్య, ఉపవాసం ఒక ప్రత్యేక సంప్రదాయంగా మిగిలిపోయింది. కానీ, ఈ వేడుకల వేళ మధురమైన కోరికలు బయటకు వస్తాయన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. ఈ అభిరుచులకు అడ్డుకట్ట వేసి ఆరోగ్యకరమైన పదార్థాలను అర్థం చేసుకోవడం ముఖ్యం.

బాదంపప్పులు రుచిగా ఉంటాయి, అన్ని రకాల ఆహార పదార్థాలతో జతగా ఉంటాయి. బాదం అనేక ఆరోగ్య ప్రయోజనాలు అనేక ఆయుర్వేదం, యునాని , సిద్ధ గ్రంథాలలో వెల్లడి చేయడం జరిగింది. ప్రతిరోజూ బాదంపప్పును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువు , టైప్-2 మధుమేహం నిర్వహణలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా, బాదం లో విటమిన్ బి2, విటమిన్ ఈ, మెగ్నీషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉన్నాయి. నవరాత్రి కోసం బాదం చన్నా మసాలా, బాదామి నంఖాటై వంటి ఆరోగ్యకరమైన బాదం ఆధారిత వంటకాలను ప్రయత్నించండి. వీటిని తయారు చేసుకోవటం సులభం. పోషకాలు కూడా అధికంగా ఉంటాయి. ఈ ఉపవాస వేళ ఇవి ఆరోగ్యమూ అందిస్తాయి

అన్ని పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలి



నవతెలంగాణ - ముషీరాబాద్

అన్ని పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని, ఎన్నికలలో బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వకపోతే ఓడిస్తాం అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా నియమితులైన పగడాల సుధాకర్‌ను బీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.అన్ని పార్టీలు బీసీలకు 20 శాతం టికెట్లు కూడా ఇవ్వడం లేదని, ఏదో ఒక సాకుతో బి.సి.లకు మొండి చెయ్యి చూపుతున్నారని అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని 40 సంవత్సరాలుగా ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీ సంఘాలు హైదరాబాద్, ఢిల్లీ పార్లమెంట్ వద్ద 900 సార్లు ధర్నాలు ప్రదర్శనలు నిర్వహించామని తెలిపారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెడితే ప్రతీ రాష్ట్రంలో బీసీలకు 50 శాతం అసెంబ్లీ స్థానాలు రిజర్వు అవుతాయని, అన్నీ రాజకీయ పార్టీలు తప్పని పరిస్థితిలో కేటాయించిన నియోజకవర్గాలు బీసీలకే ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బి.సి బిల్లుకై పోరాడదాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్, రాజేందర్, నాని, శివ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి బీజేపీ కార్యక్రమంలో భాగంగా చిక్కడపల్లి బాపూనగర్ బస్తీలో కార్పొరేటర్ పావని బీజేపీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్, జి.శ్రీకాంత్,ఉమేష్,సత్తి రెడ్డీ,ఆకుల సురేందర్, రాజేందర్, నర్సింహ తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ - ముషీరాబాద్

ఆదాం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవ తెలంగాణ, ఓయూ:-
మనికేశ్వర్ నగర్ లో నరేష్, రవి, బోదాస్ నరసింహ ఆధ్వర్యంలో 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఆదాం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదం. సంతోష్ కుమార్ మాట్లాడుతూ. గడపగడపకు వెళ్లికాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లను ప్రతీ ఒక్క ఓటరుకు వివరిస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ గెలుపునకు కషి చేయాలని, యువతకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్
ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జెట్టి భారతి ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూప్ నాయకురాలు భాగ్య కూడా భీమ్రావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడే ఆ పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారు



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్
ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలకు ప్రజలు గుర్తుకొస్తారని బీఆర్ఎస్ సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మొండా మార్కెట్ డివిజన్‌లో పాదయాత్ర ద్వారా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటిరోజు ప్రచారంలో బండిమెట్, మారుతివీధి, నాలా బజార్, ఓల్డ్ జైల్ ఖానా తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు. ప్రచారం ప్రారంభం నుంచి చివరి వరకు మంత్రికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. బతుకమ్మలు, డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టి మంత్రికి నుదుటన తిలకం దిద్దారు. భవనాల పై నుంచి మంత్రి పైకి పూలవర్షం కురిపించారు. ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. తమ సమస్యలు పరిష్కరించిన, తమ బతుకుల్లో వెలుగులు నింపిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, తమ ఓటు కారు గుర్తుకే అని మద్దతు తెలిపారు. పాదయాత్ర, ప్రచారంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లకు చెందిన కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ క్రింద ఆర్థిక సహాయం అందిస్తూ తమ గౌరవాన్ని మరింత పెంచిందని పలువురు వద్దులు కతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివద్ధిని 10 సంవత్సరాల కాలంలో చేశామని చెప్పారు. గతంలో ఇక్కడి నుంచి గెలుపొంది ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, మంత్రులుగా చేసిన వారు సైతం చేయలేని అభివద్ధి పనులను సీఎం కేసీఆర్ సహకారంతో చేసినట్టు తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థను అభివద్ధి చేశామని, తాగునీటి సమస్యను కూడా పరిష్కరించామని చెప్పారు. అభివద్ధి పనులు కండ్ల ముందే ఉన్నాయని, ముమ్మాటికి గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు చూపెడుతున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజారిటీతో ఘన విజయం ఖాయమని అన్నారు.

కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే మాయమాటలతో ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీల ను ప్రజలు నమ్మబోరని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పుడు ఒక్క చాన్స్ ఇవ్వమని కోరుతున్న కాంగ్రెస్ 45 నుంచి 50 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉన్ననాడే ప్రజలకు మేలు చేయలేనోళ్ళు ఇప్పుడు కొత్తగా గ్యారెంటీ, వారంటీ అంటూ కొత్త కొత్త పేర్లతో వస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర బీజేపీ నేతలు ఎన్ని నిధులు తీసుకోచ్చారో చెప్పాలని అన్నారు. ప్రజలు అభివద్ధిని కోరుకుంటున్నారని, మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపడతారని చెప్పారు. ఈ ప్రచారంలో మంత్రి వెంట బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు ఆకుల రూప, నామన శేషకుమారి, కిరణ్మయి, పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికష్ణ, కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడానికి కృషి



- షెర్రీ జైరత్..

నవ తెలంగాణ-బంజారా హిల్స్...
మెరుగైన వైద్యం అందించడానికి ఉద్దేశించి ప్రసిద్ధ ప్రసూతి ఆస్పత్రుల చైన్ ,ఫెర్నాండెజ్ హాస్పిటల్‌తో శిశువులు,చిన్నారుల కోసం భారతదేశంలో మొట్టమొదటి సర్టిఫైడ్ ఆర్గానిక్ పర్సనల్ కేర్ అండ్ న్యూట్రిషన్ బ్రాండ్,హెర్బీ ఏంజెల్ భాగస్వామ్యం చేసుకున్నట్టు హెర్బీ ఏంజెల్ షెర్రీ జైరత్ వెల్లడించారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెర్బీ ఏంజెల్ బ్రాండ్ యాక్సెసిబిలిటీ అవగాహనను మెరుగుపరచడానికి ఈ భాగస్వామ్యం ఎంతగానో సహకరిస్తుందని తెలిపారు. ఆర్గానిక్, ఆయుర్వేద పదార్థాలతో తయారు చేయబడిన సురక్షితమైన బేబీకేర్ ఉత్పత్తులను అందించడంలో చూపుతున్న నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. హెర్బీ ఏంజెల్ బేబీ కేర్ పట్ల వారి నిబద్ధత , నైతిక విలువలను ప్రోత్సహించే, రిటైల్ ఏర్పాటు చేయబడిన సంస్థ, ఫెర్నాండెజ్ హాస్పిటల్ విలువలతో బాగా మిళితం అవుతుందన్నారు. వారి సంయుక్త ప్రయత్నాల ద్వారా, ఈ ప్రసిద్ధ సంస్థలు తల్లిదండ్రులకు ప్రీమియం,సహజమైన బేబీకేర్ ఉత్పత్తులకు తగిన అవకాశాలను అందించాలని భావిస్తున్నాయని, అలాగే ఆరోగ్యానికి హాని కలిగించకుండా చిన్నారుల శ్రేయస్సుకు మెటర్నిటీ కేర్‌లో పేరున్న ఫెర్నాండెజ్ హాస్పిటల్‌తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఫెర్నాండెజ్ హాస్పిటల్ అనుభవం, విశ్వసనీయత ద్వారా వారు సురక్షితమైన బేబీకేర్ నిర్ణయాలు తీసుకుంటున్నారనే విశ్వాసాన్ని తల్లిదండ్రులకు దించడమే

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి ఎస్ రెడ్డితో కలిసి, బ్రహ్మ శంకర్ నగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్, తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తూ ప్రచార రథంపై ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును, నియోజకవర్గంలో చేసిన అభివద్ధి పనులను వివరించారు. కరపత్రాలను రహమత్ నగర్ డివిజన్ ప్రజలకు అందజేశారు. ప్రచారానికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాగంటి గోపీనాథ్ కు పూర్తి మద్దతు తెలుపుతు ప్రచారాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, నజీర్, నాగరాజు, కష్ణ, పరుశురాం, ధనుజ, మన్సూర్, స్రవంతి,రాకేష్, అరుణ్, విలియమ్స్,లక్ష్మయ్య, శాంతకుమార్, కుమార్, ఫయాజ్,జబ్బార్ ,గఫూర్,రవిశంకర్, సమీనా తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ఓయూ
ఓయూలో మూడు బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఓయూ ప్రధాన పరిపాలనా భవన ఆవరణలో నిర్వహించారు. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడారు. ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ వీసీ ప్రో.రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కతి, సంప్రదాయాల్లో బతుకమ్మ ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కించుకుందని అన్నారు.బతుకమ్మ, దసరా పండుగ వచ్చిందంటే ఊళ్లల్లో ఉండే ఉత్సాహమే వేరన్నారు. బాల్యంలో ఊళ్లో జరిగే బతుకమ్మ పండుగకు మిత్రులతో కలిసి చేసే హడావుడిని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఉద్యోగులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఎస్బీఐ మేనేజర్ శివంగి కుమార్, ఓయూ మహిళా కమిటీ నుంచి ప్రణీత, హైమావతి, ప్రీతి తివారి, వరలక్ష్మి, స్వాతి రెడ్డి, సుధ పాల్గొన్నారు. ఎన్జీఓస్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ల నాయకులు బియ్యాని జ్ఞానేశ్వర్, రవి, నాగరాజా రావు,విజయ్ కుమార్, శివ శంకర్, నాగరాజరావు, రవి, అక్బర్ బేగ్ మహిళ ఉద్యోగులు,సిబ్బంది భారీగా తరలివచ్చారు. బతుకమ్మ సంబరాలతో పాటుగా దాండియా తో సందడి చేశారు.

ఏబీవీపీ స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల



నవతెలంగాణ-ఓయూ
ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూస్ సెమినార్ హాల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా విద్యార్థిని ఉద్యోగం అంశాలను చేర్చారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ స్టూడెంట్ మ్యానిఫెస్టోను రాజకీయ పార్టీలు అన్ని విధిగా వారి వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని, లేనిపక్షంలో రాబోవు ఎన్నికల్లో విద్యార్థులు అందరూ కలిసి ప్రజల్లో చైతన్యాన్ని నింపి గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగులను పూర్తిగా విస్మరించి , విద్యాలయాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో బోధన బోధనేతర ఖాళీలను భర్తీ చేసి 8624 పాఠశాలలను పున: ప్రారంభించాలన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి ఖాళీగా ఉన్న ఒక లక్ష 91 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పథ్వి తేజ,కమల్ సురేష్, శ్రీనాథ్ ,జీవన్ శ్రీరామ్, రాజు మహేష్ ,హరిప్రసాద్ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సాధించిన ఓయూ పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ
ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ పాపతోటి నరేంద్రకుమార్‌లు మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ సాధించారు. బ్యాక్టీరియా మెటబొలైట్ నుంచి బయో పెస్టిసైడ్ తయారుచేసి, కెమికల్ పెస్టిసైడ్ కన్నా త్వరగా, మెరుగ్గా పనిచేసే విధంగా తయారు చేయుటకు వారు రూపొందించిన ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఐ.ఎఫ్.సి.ఐ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వెంచర్ క్యాపిటల్ స్కీం కింద ఎంపిక చేసి రూ 30 లక్షలు గ్రాంట్ ను మంజూరు చేసింది. వివిధ దశలలో వారి ప్రతిభను ప్రదర్శించి విజయవంతంగా ప్రాజెక్టు గ్రాంట్‌ను సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాల తరఫున గ్రాంట్ కి ఎంపికైన ఏకైక ప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టు నిలవడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మారుమూల గ్రామాలైన డోర్నకల్, నెల్లికుదురు మండలం శ్రీరామగిరి నుండి వచ్చి వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అనేక పరిశోధనలు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా కెమికల్ పెస్టిసైడ్ వాడటం వలన మానవులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా వాటి వల్ల పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోందని, కావున కెమికల్ పెస్టిసైడ్‌ల వాడకం నిర్మూలించి బయోపెస్టిసైడ్స్ వాడటం వల్ల పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలను అధిగమించి మెరుగ్గా పనిచేసే ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్ ను తయారు చేయనున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం వీరు మిర్చి, మామిడి పంటలపై తీవ్ర ప్రభావం చూపించే నల్ల పురుగును నిర్మూలించేందుకు చేసిన ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అందించే 50 లక్షల బయో టెక్నాలజీ ఇగ్నిషన్ గ్రాంట్‌కి ఎంపికై పరిశోధనలు చేస్తుండటం గమనార్హం. గతంలో కూడా వీరు కేంద్ర ప్రభుత్వ సంస్థ అందించే ప్రాజెక్ట్ గ్రాంట్ లకు ఎంపికై విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం థాయిలాండ్ సురనరీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ క్రాఫ్ ప్రొడక్షన్‌లో పోస్ట్ డాక్టరల్ గా చేస్తుండగా, డాక్టర్ గాజుల ప్రభాకర్ శ్రీ జీ. పి. అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థని స్థాపించి అనేక రకాల వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీరు చేసిన పరిశోధనలు 25కి పైగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయినాయి. వీటితో పాటు ఇప్పటివరకు 5 పుస్తకాలను ప్రచురించడంతో పాటు, 6 పేటెంట్లను కూడా పొందారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లభిస్తే రైతులకు ఉపయోగపడే మరిన్ని పరిశోధనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వీరు తెలిపారు.

భారత స్విమ్మర్ క్వీని విక్టోరియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి



- తెలంగాణ స్విమ్మింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-అంబర్‌పేట
అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పతకాలు సాధించిన క్వీని విక్టోరి యాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలని తెలంగా ణ స్విమ్మింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షుడు చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలలో 17దేశాల నుంచి పాల్గొన్న క్వీని విక్టోరియా గోల్డ్ మెడల్ సాధించడం అభినంద నీయమని, రాష్ట్రంలోని ఏకైక స్వి మ్మింగ్ క్రీడాకారిణిగా చరిత్ర సష్టించారన్నారు. ఇటీవల సెర్బియా రాజధాని బెల్గ్రేడ్ జరిగిన ఫిన్ స్విమ్మింగ్ పోటీలలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించిన హైదరాబాద్ బర్కత్ పురాకు చెందిన గంధం క్వీని విక్టోరియాను గురువారం ఫెడరేషన్ బందం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఫిన్ స్విమ్మింగ్ క్రీడాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రోత్సహించాలన్నారు. క్వీని విక్టోరియా 43 వయస్సులో 3 కిలో మీటర్ల మహిళా విభాగంలో బంగారు పతకం, 1 కిలోమీటర్ విభాగంలో సిల్వర్ పతకం సాధించ డం గొప్ప విషయం అన్నారు. ఓపెన్ వాటర్ ఫిన్ స్విమ్మింగ్ చాంపియన్షిప్ పోటీలలో క్వీని విక్టోరియా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన క్వీని విక్టోరియాను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. రేపటి భవిష్యత్తులో క్వీని విక్టోరియా ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి దేశ ప్రతిష్టతను పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్విమ్మింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సతీష్ మట్టా, టిడిఎ ఎస్ ఫౌండర్ సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి



- ఓయూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు. టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ
ఓయూలో ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్,ఔట్ సోర్సంగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ అధ్వర్యంలో సైన్స్ కాలేజ్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో మెస్, హాస్టల్ లలో ఉద్యోగులు సాయి సెక్యూరిటీ కాంట్రాక్టర్ పరిధిలో దాదాపు 60 మంది పని చేస్తున్నారు అని అన్నారు. వీరికి దాదాపుగా మూడు నెలలుగా నుంచి సమయానికి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నెల 19 వ తేది దాటినా నేటికీ వేతనాలు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు వెయ్యాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవటం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. వీరికి వేతనాలు ప్రతి నెల 10వ తారీకు లోపల రావాలన్నారు. కాంట్రాక్టర్‌లో మాట్లాడి వెంటనే వేతనాలు వెయ్యాలని సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రో. వీరేశంను కలిసి మాట్లాడారు. సైన్స్ కాలేజ్ ప్రో.వీరయ్య సానూకులంగా స్పందించి వేతనాలు సకాలంలో వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,అంజమ్మ,జయమ్మ,చ్.ఉమ,అనురాధ, .,అజీమ్,పాల్గొన్నారు.

కార్మిక కర్షకులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయొద్దు



- ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ సమీరా..

నవతెలంగాణ - బంజారాహిల్స్
నగరంలో ప్రభుత్వం నిర్మిస్తున్న భారీ ఆస్పత్రిలో ఒకటైన టిమ్స్, సనత్ నగర్ భవన నిర్మాణ కార్మికులు కర్షకుల ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించవద్దంటూ అమీర్‌పేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌లో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరానికి తెలంగాణా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వెయ్యి పడకల ఆస్పత్రి సనత్ నగర్ సైట్‌లో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, ఇతరత్రా సిబ్బందికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆప్టోమెట్రిస్టు తస్నీమ్ వైద్యులు సమీర ఆధ్వర్యంలో ప్రాథమిక పరీక్షలతో పాటూ కంటి పరీక్షలు కూడా ప్రత్యేకంగా నిర్వహించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతరం కాలుష్యంతో కూడిన వాతావరణంలో పని చేసే భవన నిర్మాణ కార్మికులు నియమిత కాలంలో ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. అంతే గాకుండా భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగినా ఆరోగ్య సమస్య తలెత్తినా స్వీయ వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపులో సుమారు 500 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, సునీత, బర్షా రాణి లతో పాటూ క్యాంపు కోఆర్డినేటర్ పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా బతుకమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ-బేగంపేట్
ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు కన్నుల పండువగా సాగాయి. ప్యాట్నీలో ఎస్బీఐ ఆవరణలో బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిణులందరూ రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆటాపాటలతో, దాండియాతో అలరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, డిప్యూటీ జీఎం బాలానంద, అసోసియేషన్ డీజీఎస్ కష్ణంరాజుతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్బీఐ లేడీస్ క్లబ్ హైదరాబాద్ సర్కిల్ మహిళలు పాల్గొన్నారు.

సూత్రాతో దసరా దీపావళి పండుగ సందడి...



నవతెలంగాణ-బంజారా హిల్స్
ఈ సారి సూత్రాతో దసరా దీపావళి పండుగలను కలర్ ఫుల్‌గా చేసుకోవాలని సూత్ర ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఉమేష్ మధ్యాన్ తెలిపారు.గురువారం బంజారాహిల్స్ తాజ్ కష్ణ హెూటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడల్స్ రిషిత,మనీషా,దీపిక,వాన్యా అగర్వాల్, షారోన్,రియాలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా సూత్ర ప్రదర్శనను ప్రారంభించారు. చేనేతలకు సహకారం అందిస్తూ 'మేడ్ ఇన్ ఇండియా'ప్రాంతీయ వస్తువుల ఫ్యాషన్ ఫెయిర్లలో దేశవ్యాప్తంగా ఉన్న దుస్తులు, లైఫ్స్టైల్ రిటైలర్లను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చేనేతలకు అండగా ఉంటూ వారు తయారు చేసిన ప్రత్యేకమైన మహిళ లదుస్తులు ,సాంప్రదాయ దుస్తులు, ఫ్యూజన్ దుస్తులు,ఉపకరణాలు, అలాగే ఆభరణాలు,సంచులు, గహ అలంకరణతో పాటు ప్రస్తుత జీవనశైలి అనుగుణమైన వస్తువులు ఇతరులకు ఇవ్వాలనుకునే బహుమతి వస్తువులతో సహా పండుగ ఉత్పత్తి విభాగాలపై ఈ కార్యక్రమం దష్టి పెట్టిందన్నారు. ప్రదర్శనలో సుమారు 3 వేల కంటే ఎక్కువ సందర్శకులు అలాగే 60కి పైగా ప్రదర్శకులు వారి ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు.కోల్‌కతా ప్రధాన కార్యాలయం అయిన సూత్రా ఎగ్జిబిషన్ ఈ కార్యక్ర మాలను నిర్వహిస్తోందని, డిజైనర్లు, ఇన్స్పైర్డ్ చీరలు,సల్వార్ సూట్లు, లెహెంగాలు, పాదరక్షలు, ఇతర యాక్సెసరీల స్పెక్ట్రంను మీ కోసం మాత్రమే ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రదర్శకులు సుమారు సాఖ్ విలక్షణమైన దుస్తులు, వస్త్రం బోటిక్, హార్ష్ డిజైనర్ బోటిక్,మహాలక్ష్మీ జ్యువెలర్స్,సిమ్రాన్ డమ్రా,గ్లాం వరల్డ్, హియా క్రియేషన్ ముంబై హురైన్ క్రియేషన్, ఎలిగెన్స్ అహ్మదాబాద్,కేవై కలెక్షన్,మాక్ వస్త్ర వాఫే కోల్‌కతా, జువెలరీ వరల్డ్ బై ఉస్మాన్ జరీవాలా పల్లవి పీయూష్ లఖ్నవూ కుర్టీస్,షాజో ది క్రియేటివ్ హబ్ అన్నారు. సరదాగా ప్రదర్శననూ తిలకించాలని నగరవాసులకు కోరారు.

బాలల నృత్య ప్రదర్శన కన్నుల పండుగ



నవతెలంగాణ-కల్చరల్
శ్రీ సాయి నటరాజ అకాడెమీ, త్యాగరాయ గాన సభ లో నాట్య గురువు తులసి శిష్య బందం జ్ఞాన సరస్వతి దేవాలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రి వేడుకల్లో భాగంగా కూచిపూడి సంప్రదాయంలో నత్యాలు ప్రదర్శించారు. గాన సభ అధ్యక్షుడు, శంగేరి శారదా పీఠం సరస్వతి దేవాలయ దర్మాధికారి కళా జనార్ధన మూర్తి గురువు తులసిని శిష్యబందం ను సత్కరించి అభినందించారు

బండారి గెలుపునకు ప్రతి ఇంటికీ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలింపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్‌లో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కార్యకర్తలు, మహిళలు , తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : కార్పొరేటర్ నవీన్‌కుమార్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యమని, 9 ఏండ్లలోనే ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మారిపోయాయని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ జమాల్‌పూర్ నవీన్ కుమార్ అన్నారు. మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో 25వ డివిజన్ పాత బస్తీకి చెందిన దీపికకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ ఫండ్ రూ.15వేల చెక్కును కార్పొరేటర్ కార్యాలయంలో గురువారం అందజేశారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో దీపిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో అభివృద్ధి సాధ్యం : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం కరీంగూడ గ్రామంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో సర్పంచ్ కౌకుంట్ల గోపాల్‌రెడ్డి, కందాడి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు తోట శ్రీనివాస్‌రెడ్డి, తోట నరసింహారెడ్డి, తోటపాపిరెడ్డి, తోట వెంకటరెడ్డి, తోట చిన్న వెంకటరెడ్డి, తోట మోహన్‌రెడ్డి, తోట మైపాల్‌రెడ్డి, తోట సుధాకర్ రెడ్డి, తోట రజనీకాంత్ రెడ్డి, తోట రవీందర్‌రెడ్డి, తోట అచ్యుత్‌రెడ్డి, తోట రాఘవరెడ్డి, తోట శ్రీకాంత్‌రెడ్డి, తోట పెద్ద నరసింహారెడ్డి, తోట కమలాకర్ రెడ్డి, తోట ఎల్లారెడ్డి, తోట చంద్రారెడ్డి, తోట అనీల్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం మొత్తం మీద 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మూడు గంటల కరెంటే వస్తుందన్నారు. రైతుల భూములపై హక్కులు రైతులకే ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొస్తే కాంగ్రెస్ నేతలు దానిని రద్దు చేయడానికి సిద్ధం అయ్యారని తెలిపారు. రైతుల భూములు భద్రంగా ఉండాలన్న, 24 గంటలు కరెంట్ రావాలన్న వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు ప్రయాణికుల మన్ననలను పొందాలి : చెంగిచెర్ల డిపో మేనేజర్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రయాణికుల మన్ననలను పొందడంతో పాటు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో టార్గెట్‌కు మించి ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, డ్రైవర్లు, ప్రతిభ కనపరిచిన మెయింటెనెన్స్ సిబ్బంది, సూపర్‌వైజర్లకు ప్రగతి చక్ర అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు చెందిన ఉద్యోగులను శాలువాలతో సన్మానించి నగదు, ప్రగతిచక్ర అవార్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగులకు పనితీరు, ఆదాయం పెంపొందించడంలో పోటీతత్వం పెరగాలన్నారు. ఆర్టీసీలో ప్రవేశ పెట్టిన గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 100 రోజుల ప్రోగ్రాం విజయవంతం చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. విధి నిర్వహణలో డ్రైవర్‌లు సెల్ ఫోను మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా 30 మంది డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్(ఫైనాన్స్) ఎన్ అశోక్ కుమార్, ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి గెలుపుతోనే అభివృద్ధి : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలింపించాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకూ ప్రచారం చేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గెలిపించడానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. కాలనీవాసులు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్తుంటే చాలా సంతోషం గా ఉందన్నారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్, ఆసరా పింఛన్ పథకాలు అందుతున్నాయని ప్రజలు చెప్పడం బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జంపాల్ రెడ్డి, రాజ్ కుమార్, అశోక్, జయపాల్, ఎల్లయ్య, నరహరి, నవీన్ గౌడ్, రమేష్, కుమార్, రామకృష్ణ, బాలనరసింహ, కుమార్, మహిళా నాయకులు భాగ్యమ్మ పర్వీన్, కృష్ణవేణి, జ్యోతి, లక్ష్మి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగకు జీపీ సిబ్బందికి బట్టల పంపిణీ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ కొత్త బట్టలు, రూ.500 చొప్పున18మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది తనవంతు సహాయంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుడి రఘు, జీ.అనంత్‌రెడ్డి, కుమార్‌యాదవ్, నక్కశ్రీనివాస్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్‌లో గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం




నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ మర్రిచెట్టు నుంచి న్యూ రాంనగర్ నగర్ ఏ బ్లాక్, బీ బ్లాక్, ఆదర్శనగర్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో గురువారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బొల్లం లక్ష్మణ్ ఆయన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

ఏఎఫ్ ఉన్న మహిళలకు స్ట్రోక్ వచ్చే అవకాశం

- మహిళల్లో అట్రియల్ ఫైబ్రిల్లాషన్ (గుండె దడ) కేసులు అధికం
- అందుబాటులోకి అధునాతన క్రయో అబ్లేషన్ థెరపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హృదయ సంబంధ వ్యాధులు మరియు గుండె సంబంధిత సమస్యలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మహిళల్లో గుండె దడ (ఏఎఫ్) కేసులు ఇటీవలి గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుండెలయ సక్రమంగా లేని స్థితి ఇది. ఈ సమస్య ఎదుర్కొంటున్న వారికి ఆశాకిరణంగా అధునాతనమైన, మినిమల్ ఇన్వాసివ్ క్రయోఅబ్లేషన్ థెరపీ అందుబాటులోకి వచ్చింది. గుండె దడ (ఏఎఫ్) అనేది గుండె యొక్క లయను ప్రభావితం చేసే ఒక వైద్య పరిస్థితని, దీని వలన అది తరచుగా వేగంగా కొట్టుకుంటుందనిలి గచ్చిబౌలిలోని 'ఏఐజీ' హాస్పిటల్‌లోని ఎలక్ట్రోఫిజియాలజీ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ సీ. నరసింహన్ ఎండీ, డీఎం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గుండె యొక్క రెండు ఎగువ గదులు (కర్ణిక) అస్తవ్యస్తమైన విద్యుత్ సంకేతాలను అందుకున్నప్పుడు, వణుకు లేదా ఫైబ్రిలేట్‌కు దారితీసినప్పుడు ఈ అసాధారణత ఏర్పడుతుందన్నారు. 'ఏఎఫ్' కారణంగా రక్తం గడ్డకట్టడం, స్ట్రోక్, గుండె వైఫల్యం మరియు ఇతర గుండె సంబంధిత సమస్యల వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని తెలిపారు. ఏఎఫ్ లక్షణాలలో గుండె దడ, శ్వాస ఆడకపోవడం, నీరసం, అలసట మరియు గందరగోళంగా ఉంటుందన్నారు. ఈ లక్షణాలు రోజువారీ కార్యకలాపాలను ప్రభావితం చేస్తాయన్నారు. ఎక్కువ మంది మహిళలు ఈ పరిస్థితితో జీవిస్తున్నారని తెలిపారు. ఏఎఫ్ ఉన్న మహిళలకు స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అధిక రక్తపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి లేదా అతి చురుకైన థైరాయిడ్ వంటి ఇతర ఆరోగ్య పరిస్థితులతో ఏఎఫ్‌ను నివారించడం సవాలుగా మారుతుందన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, క్రయోఅబ్లేషన్ థెరపీ అభివద్ధి, ఏఎఫ్ నిర్వహణలో గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. అనేక మంది రోగులకు లక్షణాలను తగ్గించడంలో మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడంలో విజయవంతమైందన్నారు. ఈ కొత్త చికిత్సతో మహిళలు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరు.

కాంగ్రెస్ నాయకులందరూ ఒకే కుటుంబం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అందరూ ఓకే కుటుంబీకులమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభ్యర్థిగా కొలన్ హన్మంత్ రెడ్డికి టికెట్ ఖరారు కావడంతో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయనున్నట్టు తెలిపారు. గురువారం నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, జ్యోత్స్న శివారెడ్డి, సుమిత్రా జీవెందర్‌రెడ్డిలు హన్మంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొలన్ హన్మంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



మేడ్చల్‌లో..

నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చాపరాజు, సీనియర్ రాఘవేందర్‌గౌడ్, మల్లేష్ గౌడ్, సింగిరెడ్డి పోచయ్య, మాజీ యూత్ అధ్యక్షుడు రేగు రాజు, వేముల శ్రీనివాస్ రెడ్డి, జనగాం నాగరాజు గౌడ్,రంజిత్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, తోంట యాదయ్య పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

కాంగ్రెస్ మేడ్చల్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ జన్మదినం సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కల్లేపల్లి సదానంద్, రజిత గోపాల్, రాజు యాదవ్, ధనమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, దళిత కాంగ్రెస్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్,బీసీసెల్ అధ్యక్షులు సుమన్, లత తదితరులున్నారు.

శామీర్‌పేటలో..

మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో గురువారం ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అఖిలేష్‌రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ రామిడి శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జగనాథం, మల్లేష్ యాదవ్, భూపాల్ రెడ్డి, శేఖర్ యాదవ్, నర్సింహులు, నర్సింహులు, మల్లారెడ్డి, గురువారెడ్డి, గోపి, నాగరాజు, రాము, నెహ్రూ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మాధవ రెడ్డి, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..



శామీర్‌పేటలో..

మగువల మనసు దోచే చీరలు..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

సిఖ్ విలేజ్‌లో డైమండ్ పాయింట్ సమీపంలోని శ్రీ రాజ రాజేశ్వరీ గార్డెన్స్‌లో వీవ్స్ అండ్ క్రాఫ్ట్ వస్త్ర ప్రదర్శన దసరా నవరాత్రులు, దీపావళి పండుగ స్పెషల్ కలెక్షన్స్‌ను గురువారం సినీతార నాగ భార్గవి ప్రారంభించారు. భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని భార్గవి అన్నారు. ఈ ప్రదర్శనలో కొలువు దీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను తిలకిస్తూ, వాటి తయారీ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై నేటికి ఆదరణ తగ్గలేదని, నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. డిజైనర్లు సైతం దేశంలో చేనేత కారులు నేస్తున్న ఈ హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను సృజనాత్మకంగా డిజైన్ చేస్తున్నారని అన్నారు. కాగా ఈ హ్యాండ్‌లుమ్ ఉత్పత్తుల తయారీకి చేనేత కారులు శ్రమ ఎంతో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ను మరింత ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్వాహకులు శ్రీలత మాట్లాడుతూ దసరా నవరాత్రుల పండగల స్పెషల్ కలెక్షన్‌తో ఏర్పాటు చేసిన ఎక్స్పో ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో దేశంలోని 18 నగరాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్, పట్టు వస్త్రాలు, బెనారస్, పోచంపల్లి, చందేరి, కాశ్మీరీ సిఫాన్, చాందానీ, మైసూర్ సిల్క్, ప్రింటెడ్ సిల్క్ వంటి మరో 30 నుండి 40 రకాల వస్త్రో ఉత్పత్తులను అందు బాటులో ఉంచారని వివరించారు.



తూంకుంటలో జిల్లా అథ్లెటిక్ పోటీలు

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో గురువారం జిల్లాస్థాయి అథ్లెటిక్ అండర్-14,16,18,20 బాల, బాలికల పరుగుపందెం, జంపింగ్, త్రోవింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. అంతకుముందు జిల్లా బాధ్యులు ఆర్గనైజర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ఈ నెల 25, 26న సూర్యాపేటలో జరిగే 10వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే మేడ్చల్ జిల్లా టీమ్‌ను ఎంపిక చేస్తామన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన 30మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రావు ,అశోక్, మెంబర్స్ ప్రశాంత్, వ్యాయమ టీచర్లు సునీల్, రవి, సురేందర్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, రాగిడి లక్ష్మారెడ్డి, నెర్ధం భాస్కర్‌గౌడ్‌లు అన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్‌లోని కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు పలు కాలనీల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో గుడి మధుసూదన్ రెడ్డి, కొక్కొండ జగన్, సత్యరాజ్‌గౌడ్, జెల్లి మోహన్, అంబటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాల్లో 'స్టార్ మా' సీరియల్ నటుల సందడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దసరా, బతుకమ్మ పండుగ సంబురాల్లో భాగంగా తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ స్టార్ మా, సీరియల్ నటులు తమ అభిమాన ప్రేక్షకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాతాలలో దుర్గా పూజా మండపాల వద్దకు సందడి చేశారు. స్టార్‌మా ప్రముఖ షోలు "పలుకే బంగారమాయెనా" "నాగ పంచమి" నుండి కళాకారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో తమ అభిమానులతో సంతోషంగా గడిపారు. ప్రకాశవంతంగా వెలిగిపోతున్న దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ, సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు. తమ వీక్షకులతో దృఢమైన బంధాన్ని పెంపొందించుకోవడానికి, ప్రతి పండుగను సంతోషకరమైన అనుభూతిగా మార్చడానికి స్టార్ మా కట్టుబడి ఉంది. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా తమ కళాకారులను ప్రేక్షకులకు మరింత చేరువ చేసేందుకు ఛానెల్ చేస్తున్న ప్రయత్నం ఐక్యత మరియు వేడుకల సంతోషకరమైన క్షణాలను ఆనందంగా గడిపారు.

ఈ జీవితం ప్రజా సేవకే అంకితం





- జన నినాదంతో ముందుకు సాగుతా
- జన్మదిన వేడుకలలో మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజల కోసమే ఈ జీవితం మొత్తం అంకితం చేస్తానని జన నినాదమే నా నినాదంగా పనిచేస్తానని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ అన్నారు. గురువారం నాడు బోడుప్పల్ బొమ్మకు గంగయ్య గార్డెన్‌లో కాంగ్రెస్ అభిమానులు, పార్టీ శ్రేణుల మధ్య వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లతో పాటు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు వజ్రేష్ యాదవ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన ఈ జీవితాన్ని జీవితాం తం ప్రజా సేవకే అంకితం చేస్తానని అన్నారు.ప్రజల అభిమానం, పార్టీ శ్రేణుల మద్దతుతో వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ధనబలంతో ఏదైనా చేయవచ్చనే అహంకారంతో విర్రవిగుతున్న మల్లారెడ్డికి బుద్ధి చెప్పి మేడ్చల్ ప్రాంత ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. మల్లారెడ్డి బంధుగణం ,బీఆర్ఎస్ నేతలు నోట్ల కట్టలు ఎన్ని పంచిన, మద్యం ఏరులై పారించినా తోటకూర వజ్రేష్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యతను నేను, నక్క ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదీగూడ,జవహర్ నగర్, ఘటకేసర్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, పోచారం మున్సిపాలిటీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





నిమ్స్‌లో డెంటల్ క్లినిక్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్‌లో గురువారం నుండి డెంటల్ సర్వీసెస్ అందుబాటులోకి వచ్చాయి. నిమ్స్ డైరెక్టర్ బీరప్ప డెంటల్ క్లినిక్‌ని స్పెషాలిటీ బ్లాక్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 11లో ప్రారంభించారు. ఈ క్లినిక్ రిజిస్ట్రేషన్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుంది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.నిమ్మ సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్స్ డా.లక్ష్మీ భాస్కర్, డా.కృష్ణారెడ్డి, అసోసియేట్ డీన్ డా.సాయి సతీష్, డాక్టర్ సాయి బాబా, ఏపిఆర్ఓ ఆషారాణి, ప్రస్తుత డెంటల్ డాక్టర్ మహమ్మద్ క్వాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

మర్రిని సన్మానించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బుధవారం సన్మానించారు. 141 గౌతం నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో BRS పార్టీ నుండి మర్రి బీ ఫామ్ తీసుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించిన కార్యకర్తలు నాయకులు అభినందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరిలో తనకు మద్దతు గెలిపించాలని కోరారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజక వర్గాన్ని మోడల్ మల్కాజిగిరిగా తీర్చి దిద్దుతానని తెలిపారు.

నీటి సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇందిరా నెహ్రూ నగర్‌లో నీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం రాత్రి గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌లో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహిళా అధ్యక్షురాలు సుమలత యాదవ్ బాలరాజు యాదవ్, భరత్, విజయ్, నరేష్, శ్రీను, నిర్మల, బాలాజీ, నర్సింహా, కవిత, భాగ్య, సరళ, వజ్ర, బిక్షపతితో పాటు, సుమారు 300 మందితో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్ నగర్ గుట్టపైన రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని ఐఎన్ నగర్‌లో వాటర్ సమస్య పరిష్కరించాలని ఇండ్లను రెగ్యులేషన్ చేయాలన్నారు. గౌతమ్ నగర్‌లో ఆర్‌యుబీ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం, చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను వివరించి ఐఎన్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి.ఎస్.వి సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, కన్నెమల్ల నాగరాజు, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, బి కే శ్రీనివాస్, సత్యనారాయణ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

139 డివిజన్‌లో...

139 డివిజన్ ప్రేమ్ విజయనగర్ కాలనీలో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలలో ముఖ్యఅతిథిగా మైనంపల్లి వాణి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, రోజా, రమణి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

లెక్కకు మించిన నగదు సమాచారాన్ని అందించాలి

- బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు సైతం డాక్యుమెంట్లు తప్పనిసరి
- గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలపై దృష్టి పెట్టాలి
- బ్యాంక్ మేనేజర్లకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆదేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో అనుమానిత నగదు లావాదేవీలు, లెక్కకు మించిన నగదు అకౌంట్‌ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజువారీగా రిపోర్ట్ ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్‌లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్ని ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలని తెలిపారు. యూ.పీ.ఐ (గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే)ల ద్వారా ఎక్కువ అకౌంట్ లకు నగదు ట్రాన్స్‌ఫర్ అయ్యే అకౌంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని అందిచాలని తెలిపారు. ఏ.టీ.ఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు ఆయా బ్యాంకులు తప్పనిసరిగా జీ.పీ.ఎస్‌ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్‌లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగదుకు సంబంధించి రిసిప్ట్‌లను తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థుల తుది జాబితా నవంబర్ 13 నుండి 30 వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నెంబర్లను సంబంధిత బ్యాంకులకు అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. అభ్యర్థి, అభ్యర్థి సంబంధికుల అకౌంట్ల నగదు లావాదేవీలను అందించాలని తెలిపారు. పొలిటికల్ పార్టీలు ఒక లక్షకు మించిన నగదు లావాదేవీలపై సమాచారం అందించాలని తెలిపారు. అన్ని బ్యాంకులు అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్ అయిన అకౌంట్‌లు, రాజకీయ పార్టీల అకౌంట్‌లపై సమచారాన్ని ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ శరత్ చంద్ర, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, ఐ.టీ అధికారులు మనీష, ఆర్.బీ.ఐ మేనేజర్, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనజర్లు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌ను కలిసిన జగదీష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో ఉండే నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అకొడే కిషన్ రావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కిషన్ రావు ఆయనను శాలువా కప్పి సత్కరించారు.

తెలంగాణను ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్సే..



- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

స్థానికేతరులకు టికెట్ కేటాయిస్తే పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. గురువారం స్రామాట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ టికెట్‌ను స్థానికేతరులకు కేటాయిస్తే దాని ఫలితాలు చవిచూసామన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా తెలంగాణలో అధికారంలోకి రావడానికి శక్తి యుక్తులను కూడగడుతుందని అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందున ఆ పార్టీకి ఎదురుగాలి వీస్తుందన్నారు. ప్రధానంగా అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడుతున్న బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికలలో ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గం కూకట్‌పల్లి నియోజకవర్గంలో స్థానికులైన సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. లేదా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు, లేదా మహిళలకు అవకాశం కల్పిస్తే కూకట్‌పల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి, అంతేకాకుండా నిరుద్యోగ భృతి, కేజీ టు పీజీ వంటి హామీలను రెండు పర్యాయాలు ముఖ్య మంత్రి పదవినీ అనుభవిస్తూ ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకుండా ఓట్లు అడిగే అర్హతను కోల్పోయారని అన్నారు. ప్రస్తుత రానున్న ఎన్నికలలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీని ఓడించాలని, వాటిపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై నిలిచి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే గొట్టిముక్కల పద్మారావు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కే రమేష్, నియోజకవర్గ యూత్ నాయకులు చిటకోరు కృష్ణ, జిల్లా ఎస్సీ విభాగం నాయకులు మధుమోహన్, రమేష్ బాబు, జిల్లా ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్, బేగంపేట్ డివిజన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



నవతెలంగాన-సిటీబ్యూరో

ఢిల్లీలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆఫీసులో సుప్రీంకోర్టు అడ్వకేట్ జగన్ తెలంగాణ లో ఎన్నికల నిర్వహణ పై కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశారు. తెలంగాణ ఎన్నికలకు సర్వం సిద్ధం అవుతున్న వేళ, కొన్ని విషయాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిక్కచ్చిగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 2018 లో పోటీ చేసిన అభ్యర్థుల ఆధాయాలు, ఇప్పుడు అంటే ఈ ఐదేళ్లలో విపరీతంగా పెరిగి పోయాయని, గత అఫిడవిట్, తాజాగా సమర్పించే అఫిడవిట్లను పోల్చి చూడాలని కోరారు. ఈ ఐదేళ్లలో ఆదాయం ఏ విధంగా పెరిగింది.. అక్రమ పద్ధతిలోనే, సరయిన మార్గంలోనా అనే విషయాన్ని ముందే పరిశీలించాలని కోరారు. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల నియమావళి ను సరిగ్గా ఫాలో కావడం లేదని, పైగా డబ్బులు, మద్యం పంచడం తెలంగాణలో సాధారణంగా మారిపోయిందని, ఇలా చేస్తూ ఎన్నికలను ప్రహసంగా మారుస్తున్నారని, దయచేసి డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టి ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే అని కోరారు. ప్రస్తుత సమయంలో ఎన్నికల అధికారుల నిఘా చాలా కీలకం అని తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలు

1.ఓట్ల కోసం ప్రకటనలు చేసే పత్రికలు, టి.విల్లోనే క్రిమినల్ కేసులపై కూడా ప్రకటనలు ఇవ్వాలి.

1. అభ్యర్థి ఆదాయ ధృవీకరణపై పూర్తి స్థాయి పరిశీలన అవసరం 2. ఎలాంటి క్రిమినల్ కేసులు లేని అభ్యర్థులను సరయిన విధానంలో నిర్ధారించాలి. 3. ఎన్నికల్లో నేరస్థులు పోటీ చేయకుండా చూడాలి. 4. అభ్యర్థుల అఫిడవిట్‌ల పరిశీలన నిక్కచ్చిగా ఉండాలి. స్క్రుట్ని పకడ్బందీగా జరపాలి. 5. గత ఎన్నికల సందర్భంగా జరిగిన అన్ని అంశాలను ఈ సారి ఎన్నికల్లో అనుభవ పాఠాలుగా చూడాలి 6. ఎన్నికల ఖర్చులను తప్పుగా చూస్తున్న అభ్యర్థులే ఎక్కువ. అభ్యర్థులపై పర్యవేక్షణ పెంచాలి 7. తెలంగాణలో ఎన్నికల సమయంలో మద్యం పంపిణీని నియంత్రించాలి. 8. చట్టవిరుద్ధమైన చర్యలను ఎదుర్కోవాలి.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే "కురుమ" కుల సోదరుల సంక్షేమానికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఈసారి మల్కాజిగిరి నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలిపిస్తే "కురుమ" కులసోదరుల సంక్షేమానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. గురువారం ఆయన, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతథిగా హజరై కురుమ సంఘ సభ్యులను మద్దతు కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ... కమ్యూనిటీ హాల్ పనులు మధ్యలోనే ఆగి పోయాయని తెలిపారు. ఈ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... కురుమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల తర్వాత తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలను వివరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అఖండ మెజార్టీతో గెలిపించాలి



- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మేజార్టీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ డివిజన్ 9వ ఫేస్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాలని 4,7 వ ఫేస్‌ల బూత్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి.. పేదలకు అందిన సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి వివరించాలని తెలిపారు. ఎమ్మెల్యేను మూడోసారి గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు అంతా బాధ్యతగా పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, సాయిబాబా చౌదరి, కట్ట నర్సింగ రావు, రాజేష్, వెంకట్ రెడ్డి, సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైపోస్పాడియాస్ ఇంటర్నేషనల్ సోసైటీ అంతర్జాతీయ సదస్సుకు వివి.చంద్రశేకరం ప్రాతినిధ్యం



నవతెలంగాన-సిటీబ్యూరో

ఇటీవల టర్కీలో ముగిసిన 'వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ హైపోస్పాడియాస్ ఇంటర్నేషనల్ సొసైటీ (హెచ్ ఐ ఎస్)'లో ఆహ్వానించబడిన ఫ్యాకల్టీ మెంబర్‌గా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ద్వారా అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ కి చెందిన చీఫ్ పీడియాట్రిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ వీవీఎస్ చంద్రశేఖరం దేశానికి గర్వ కారణంగా నిలిచారు. డాక్టర్ చంద్రశేఖరం హైపోస్పాడియాస్ (అధశ్శిశ్న మూత్రమార్గం) పై అతిథి ఉపన్యాసం ఇచ్చారు. సైంటిఫిక్ సెషన్‌లకు అధ్యక్షత వహించారు. హైపోస్పాడియాస్ శస్త్రచికిత్స సూక్ష్మ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులతో అనేక చర్చలలో పాల్గొన్నారు. అతను, అంకుర హాస్పిటల్ నుండి అతని బృందం కూడా ఈ కాంగ్రెస్ సమయంలో హైపోస్పాడియాస్‌పై రెండు పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇది తీవ్రమైన హైపోస్పాడియాస్ యొక్క చికిత్స ఫలితాల గురించి మాట్లాడింది. హైపోస్పాడియాస్ చికిత్స పరంగా డాక్టర్ చంద్ర శేఖరం చేసిన కృషి, ఆయన అందించిన సహకారాన్ని సమావేశంలో అందరూ అభినందించారు. అతను హెచ్ ఐ ఎస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ప్రతిపాదించ బడటం తో పాటుగా ఎన్నుకోబ డటం మన దేశానికి గౌరవం. ఆయన ప్రపంచ కాంగ్రెస్ సమ యంలో హైపోస్పాడియాస్ పరంగా అంతర్జాతీయ వేదికపై భారతదేశం నుండి పాల్గొన్న ప్రముఖ నిపుణుడిగా నిలిచారు. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం మాట్లాడుతూ, "డాక్టర్ వివిఎస్ చంద్రశేఖరం అంకుర హాస్పిటల్‌కు మాత్రమే కాకుండా దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహించినందుకు మేము గర్విస్తున్నాము. డాక్టర్ చంద్రశేఖరం ప్రపంచవ్యాప్తంగా హైపోస్పాడియాస్ చికిత్సలో మార్గదర్శకులలో ఒకరిగా ఉద్భవించినందుకు మేము సంతోషిస్తున్నాము. హైపోస్పాడి యాస్ ఇంటర్నేషనల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా అతని ఎన్నికను అంకుర హాస్పిటల్ వద్ద మేము అభినందిస్తున్నాము" అని అన్నారు.

ఘనంగా దుర్గామాత మహాచండీ హెూమం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి విజయనగర్ కాలనీ, లో స్థానిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద గురువారం నాడు మహాచండీ హెూమం ప్రత్యేక పూజలను కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లం శ్రీనివాస్ గౌడ్ దంపతులు, భవాని స్వాములు, సభ్యులు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రియాజ్, కమిటీ సభ్యులు బాలునేత, మదన్ గౌడ్ ,శ్రీధర్, భవాని స్వాములు సాయి తేజ, శ్రీకాంత్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్తేజం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ కొలన్ హన్మంత్ రెడ్డికి పార్టీ అధిష్ఠానం టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ మేరకు నియోజకవర్గంలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో గురువారం కోలను హన్మంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు తమ పూర్తి మద్దతు ఉంటుందని వాగ్దానాలు చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఇతర పార్టీల నేతలు సైతం కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కొలన్ హన్మంత్ బరిలో నిలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు.. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే కొలన్ హన్మంత్ రెడ్డికే తమ పూర్తి మద్దతు ఉంటుందని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతుండటం కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్‌ను పెంచుతోందని పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం



- శ్రీ కృష్ణ నగర్ అండ్ భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్, భవాని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ నివాస కార్యాలయం వద్ద కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అడిగిన వెంటనే తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధికి సహకరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాలను బస్తీ వాసులుకు అందించడానికి కృషి చేస్తునందుకు, రానున్న ఎన్నికలలో బస్తీ వాసులు అందరు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక భారీ మెజారిటీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. తమ బస్తీ అభివృద్ధిని ఇలాగే కొనసాగించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, సింహాద్రి, శ్రీనివాస్, మాణిక్యం, శీలాదేవి, లతా దేవి, సంధ్య సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ ప్రాంతంలో స్థానిక కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ఆలయం వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గురువారం స్థానిక కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు స్థానిక నాయకులు చింతయ్య, జల్దా లక్ష్మీనాథ్, సాయి గౌడ్, తుమ్మ నవీన్, తిమ్మయ్య, జగన్, బాలు నేత, విజయ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తిరుమల శ్రీవారిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, తులసిరావు తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ముచ్చటగా మూడోసారి ముఖ్య మంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయాలని కోరారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నానని ,కోరుకున్నది జరిగితే కూకట్‌పల్లి నుంచి తిరుమల వెంకటేశ్వర స్వామి గుడి వరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకోవడం జరిగిందన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా కె.పి. యువసేన సభ్యులు విజయ్, గౌతమ్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గాయకులు గీతా మాధురి, పర్ణిక నేపథ్య గాయంతో రూపొందించిన " అన్నొచ్చిండు వివేకానొచ్చిండు " అని పాటని గురువారం పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెపి యువసేన నాయకులు, సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీశైలం యాదవ్‌ను పరామర్శించిన నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ యాతం శ్రీశైలం యాదవ్‌ను గురువారం నాదర్గుల్ గ్రామంలో బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి పరామర్శించారు. తర్వాత అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బంగారి అశోక్, లింగారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ బాబు తదితరులు ఉన్నారు.

మందకృష్ణను కలసిన శ్రీరాములు



నవతెలంగాణ - బడంగ్ పేట్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను గురువారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోరుతూ అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు కృష్ణన్న పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ కదారి బీరప్ప ఫంక్షన్ హాల్లో బస చేసిన మంద కృష్ణ మాదిగతో కాసేపు భేటీ అయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ మోర్చా నాయకులు గడ్డం వెంకటేష్, చిత్రం శ్రీను, కౌన్సిలర్ బుడమల యాదగిరి, బీజేపీ, బీజేవైఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు సుజాత, బొర్ర రవి, ఉపేందర్, పి.రాములు పాల్గొన్నారు.

మహేశ్వరం అభివృద్ధి ప్రదాత మంత్రి సబితమ్మ



- జల్‌పల్లి మున్సిపల్ యూత్ వింగ్ అధ్యక్షులు యాంజాల అర్జున్

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని జల్‌పల్లి మున్సిపల్ యూత్ వింగ్ అధ్యక్షులు యాంజాల అర్జున్ అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సి పల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన పలువురు, జల్ పల్లికి చెందిన 40 మంది బీజేపీ కార్యకర్తలు అర్జున్ ఆధ్వ ర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సం క్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ ఎస్ పథకాలు గడపగడపకూ చేరవేయాలని సూచి ంచారు. కేసీఆర్ సర్కార్‌ను ఆశీర్వదించి..హ్యాట్రిక్ సీఎం గా గెలిపించాలని కోరారు. తనను కూడా భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరారు. మరింత బాధ్యతగా పని చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ సర్పంచ్, ప్రస్తుతం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసి డెంట్ యంజాల జనార్దన్, జల్‌పల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయ కులు సూరెడ్డి సత్తిరెడ్డి, పోలేమోని నాగేష్ ముదిరాజ్, సూరెడ్డి గోపాల్ రెడ్డి, యంజాల రవి పాల్గొన్నారు.

వాకర్స్‌ను కలసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హరిణ వనస్థలి నందు పలువురు వాకర్స్ సభ్యులను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న యోగా షెడ్ వెడల్పు, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ వాకింగ్ ట్రాక్ నందు యోగా కోసం మేమే షెడ్ వేయించామని గుర్తుచేశారు. షెడ్ వెడల్పు, ఓపెన్ జిమ్స్‌లను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ పార్క్ నందు కాంత్స్ స్థలాన్ని తప్పుడు పత్రాలను సృష్టించి, కొందరు దళారులు అమ్ముకున్నారని చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్క్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరీపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి..భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్, భాస్కర్ యాదవ్, రాకేశ్, వాకర్స్ సభ్యులు విక్రమ్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఉపేందర్ రావ్, కృష్ణ గౌడ్, భిక్షపతి యాదవ్, మహేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, మల్లేష్, గోపి నాయక్, జగన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రియాల్టర్ల హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు



నవతెలంగాణ- హయత్ నగర్

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న కర్ణంగూడలోని లేక్‌విల్లా ఆర్చిడ్స్‌లో నెలకొన్న భూ వివాదాలపై శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డిల హత్య కేసులో ప్రధాన నిందితుడు మేరెడ్డి మట్టారెడ్డితో పాటుగా ఖాజా మొయినుద్దీన్, భిక్షపతిలకు రంగారెడ్డి కోర్టు గురువారం జీవిత ఖైదీలుగా తీర్పునిచ్చిందని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో కేసు పూర్వపరాలను సీపీ వెల్లడించారు. ఇబ్రహీం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్ణంగూడ గ్రామ సమీపంలో ఇద్దరు భాగస్వాములైన రియల్ ఎస్టేట్ వ్యాపారులు శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు 10 ఎకరాల భూమి కొన్నారు. కానీ అప్పటికే ఆ భూమి తనదేనంటూ మట్టారెడ్డి దాన్ని కబ్జా చేశారు. ఈ విషయంలో వీరి మధ్య గొడవలు జరుగుతున్న క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరో వ్యక్తితో కలిసి సైట్ వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న మట్టారెడ్డితో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో 2022 సంవత్సరం మార్చి 1వ తేదీ మంగళవారం ఉదయం మట్టారెడ్డి ఇతరులతో కలిసి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డిపై కాల్పులు జరిపారు. శ్రీనివాస్‌రెడ్డి అక్కడికక్కడే చనిపోగా, రాఘవేందర్‌రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. హత్య అనంతరం మృతుల రెండు కుటుంబాల సభ్యులు కూడా మట్టారెడ్డిపైనే అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులకు విచారణ మరింత సులువైంది. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ జరపగా మట్టారెడ్డే సుపారీ గ్యాంగ్‌తో ఈ హత్యలు చేయించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ కేసులో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి ఇబ్రహీం పట్నం ఏసీపీ బాలకృష్ణ రెడ్డిని పోలీస్ శాఖ విధుల నుండి తప్పించి, శాఖపరమైన చర్యలు తీసుకుంది. ఆ కేసును ప్రస్తుతం రాచకొండ ఎస్ బీ ఏసీపీ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో ఫాస్ట్రాక్ కోర్ట్ ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చేశామని సీపీ వెల్లడించారు. తప్పు చేసిన నేరస్తులు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరు అనడానికి ఇబ్రహీం కేస్ నిదర్శనం అని పేర్కొన్నారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనంపై స్వామి



నవతెలంగాణ- వనస్థలిపురం

వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు 5వ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్ర నామార్చన, స్వర్ణ పుష్పార్చన ఉత్సవమూర్తులకు అభిషేకం, హాయ గ్రీవ హెూమం, గరుడ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహెూత్సవం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం తిరువీధి ఉత్సవం, యాగశాల నందు పంచసూక్త హెూమములు, రాత్రి 9:30 గంటలకు పవళింపు సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితుల నేతృత్వంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కే. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో- చైర్మన్ కేఎల్ గణపతి, వైస్ చైర్మన్లు జగదీష్ కుమార్, పాపారావు, కే.సత్తయ్య, కోశాధికారి కే. శ్రీధర్, సంయుక్త కార్యదర్శి పి. శ్యామల, సహాయ కోశాధికారి కే. రామలక్ష్మి, సాంబ శివరావు, సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.13 కోట్ల నగదు, మద్యం పట్టుకున్నాం

- సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్



నవతెలంగాణ - హయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకూ అక్రమంగా రవాణా చేసిన నగదు, బంగారం, వెండి, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, మొత్తం వాటి విలువ రూ.13కోట్లు ఉంటుం దని సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్ చెప్పారు. గురువారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఓటరు తమ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా వుండే విధంగా చూడాల్సిన బాధ్యత రాచకొండ పోలీసులపై ఉందన్నారు. అందుకు ప్రజలు సైతం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం రూ.9కోట్ల నగదు, 3500లీటర్ల మద్యం, 5కేజీల బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. గురువారం చైతన్య పురి స్టేషన్ పరిధిలో ఓమ్ని హాస్పిటల్ వద్ద సికింద్రాబాద్ కు చెందిన కడిరిక రాజేష్ నుండి 97,16,865లక్షల నగదు ను పట్టుకున్నట్లు తెలిపారు. ఒక రూ.లక్షకు మించి నగదు ఎవరైనా తమ వెంట తీసుకుని వెళ్ళేటప్పుడు తగిన ఆధారాలను కలిగి ఉండాలని సూచించారు.

వాహనాల తనిఖీల్లో రూ.2 లక్షల 41వేలు స్వాధీనం



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో గురువారం వాహనాల తనిఖీని ము మ్మరం చేశారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐలు మాధవరెడ్డి, జగన్, ఏడుకొండలు, నర్సింగ్ రాథోడ్‌లు సాయిబ్ నగర్ హనుమాన్ విగ్రహం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా స్నేహమై నగరకు చెందిన వెంకటేశ్వరరావు కారులో రూ.1,20,000లను స్వాధీనం చేసుకున్నారు. సుష్మా చౌరస్తా వద్ద చేసిన తనిఖీల్లో మొహమ్మద్ అబ్దుల్ బషీర్ కారులో రూ.లక్ష ఇరవై ఒక్క వెయ్యి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సమర్పిస్తే బాధితులకు ఆ నగదును అందజేస్తామని సీఐ జలంధర్‌రెడ్డి తెలిపారు.

'కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి'



నవతెలంగాణ- బడంగ్ పేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14 వార్డులకు చెందిన పలువురు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు గౌడ్, హాలిమ్, అంజయ్య శ్రీశైలం యాదవ్, వినయ్ యాదవ్, వెంకటేష్, హరి బాబు, బాబు, ఎం.డి ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

'అత్యధిక మెజార్టీతో సబితమ్మను గెలిపించుకుంటాం'



నవతెలంగాణ - చైతన్యపురి

విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రా రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆర్కే పురం డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహిద్ అన్నారు. ఈ మేరకు గురువారం మంత్రిని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజ కవర్గం సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 100 పడ కల ఆసుపత్రి, మెడికల్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కళాశాల, మెట్రో రైలు విస్తరణ లాంటి పథకాలు తీసుకురావడంతో భవిష్యత్‌లో తుక్కు గూడ మరో హైటెక్ సిటీగా మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ఇంద్రసేనారెడ్డిని కలసిన శ్రీరాములు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ అధ్యక్షులు నల్లు ఇంద్రసేనా రెడ్డిని గురువారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి ఎన్నో కార్యక్రమాలను ప్రతీ ఇంటికి సుపరిచితమైన ఇంద్రన్నకు భగవంతుని దీవన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో ఏర్పాటు చేసిన రీ-చెక్ యువర్ ఓటు కౌంటర్ పరిశీలన

- న్యాయవాదులకు అవగాహన కల్పించిన ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్





నవతెలంగాణ -సిటీబ్యూరో

ఓటరు ఐడీ కార్డు ఉన్నంత మాత్రాన మీ ఓటు చెల్లదని తుది ఓటరు జాబితాలో మీ పేరును రీ-చెక్ చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం హైకోర్టులో స్వీప్ ఆక్టివిటీ కింద ఏర్పాటు చేసిన రీ-చెక్ యువర్ ఓట్ కౌంటర్‌ను డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రర్ ప్రొటోకాల్ శ్రీధర్ రావు, ప్రొటోకాల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ నర్సింగ్ రావులతో పాటు హైకోర్టు జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బందితో మాట్లాడి ఓటరు జాబితాలో తమ పేరును ఎలా చెక్ చేసుకోవాలో అవగాహన కల్పించారు. **voter.eci.gov.in, voter helpline app** ద్వారా ఓటరు జాబితాలో మీ పేరును చెక్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1950 ను సంప్రదించాలని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, స్వీప్ నోడల్ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, జాయింట్ కమిషనర్ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి



నవతెలంగాణ -తుర్కయంజాల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గురువారం తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పార్టీ ఎన్నికల ఇంచార్జి తీగల కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్ పర్సన్ అధికారంలో ఉన్నప్పటికీ ప్రత్యేక నిధులు కేటాయించి..ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఇంటింటికీ తాగునీరందించాలనే ఉద్దేశంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రూ.96 కోట్లు నిధులు కేటాయించామని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలుగా ఉంటే నష్టం జరుగుతుందనే దూరదృష్టితో నియోజకవర్గంలో నాలుగు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశామన్నారు. రొక్కం భీంరెడ్డి పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఒక్క రోజు ముందు రూ.15 కోట్ల ప్రభుత్వ నిధులు తెచ్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ట్రంక్ లైన్ నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు కేటాయిస్తే, నిలుపుదల చేసి అభివృద్ధికి అడ్డంకిగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కే దిక్కులేదు.. ఆరు గ్యారెంటీలు ఎక్కడనుండి ఇస్తారని ఎద్దేవా చేశారు.

ప్రభుత్వం మారితే అభివృద్ధి మందగిస్తుంది...

ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదరిస్తే కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసుకుంటామన్నారు. ప్రభుత్వం మారితే అభివృద్ధి మందగిస్తుందన్నారు. నిధుల కొరత ఏర్పడుతుందని చెప్పారు. మున్సిపాటిలో ఉన్న 129 కాలనీలు కాక విస్తరిస్తున్న కాలనీలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 90 నుండి 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మోసపూరిత మాటలకు లొంగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ జక్క రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నర్సింహ రెడ్డి, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ముత్యం రెడ్డి, కౌన్సిలర్లు వేముల స్వాతి, పుల్ల గుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, సిద్దాల జ్యోతి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, నాయకులు రొక్కం చంద్ర శేఖర్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, పల్సమ్ బుచ్చయ్య గౌడ్, కాకుమాను చిన్నయ్య, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, గుండ్ల రాజిరెడ్డి, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని మార్చాలంటూ ఆ పార్టీ శ్రేణుల ధర్నా



- రేవంత్ రెడ్డి టికెట్ల దందా అంటూ వెల్లువెత్తిన ఆగ్రహం..
- సునీతారావును ఓడిస్తామంటూ మిన్నంటిన నినాదాలు

నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతారావును వెంటనే మార్చి, స్థానికులకే టికెట్ ఇవ్వా లని ఆ పార్టీ శ్రేణులు గురువారం డిమాండ్ చేశారు. రేవ ంత్ రెడ్డి తమకిచ్చిన హామీకి భిన్నంగా వ్యవహరిస్తు న్నారంటూ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. టికెట్ దందాకు తెరలేపి కోట్ల రూపాయలు, స్థలాలు తీసుకుని అభ్యర్థిత్వాలు ఖరారు చేశారంటూ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రేవంత్ రెడ్డి నీ రేటు ఎంత అంటూ నినాదాలు చేస్తూ నాంపల్లి గాంధీ భవన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లోకల్, నియోజకవర్గం భౌగోళిక ఎల్లలు, ఎన్నివార్డులున్నాయో తెలియని సునీతారావుకు టికెట్ ఇవ్వడం సరికాదన్నారు. దరఖాస్తు పెట్టుకోకున్నా పార్టీ టికెట్ ఇవ్వడాన్ని తాము ఎట్టిపరిస్థితుల్లో సహించేదిలేదన్నారు. ఆమెను ఎన్నికల్లో ఓడిస్తామని, రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోషామహల్ మినీ ఇండియాలా అన్ని వర్గాలు, జాతులు, రాష్ట్రాల వారున్నారని, బస్తీలు, కాలనీలు, ఏరియాపై అవగాహన ఉండాలన్నారు. సునీతారావును వెంటనే మార్చి, స్థానికులకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పలు చోట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన నాయకులు



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో మహా లక్ష్మి రూపంలో ఉన్న అమ్మవారిని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు గురువారం దర్శించుకున్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. కాలనీ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పార్టీ నాయకులు అశోక్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కిశోర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



మలక్ పేట్ నియోజక వర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయం కమిటీ సభ్యులు డి. శ్యామ్ కుమార్ ఆలయంలో కమిటీ సభ్యులు ప్రవీణ్, శేఖర్, యాదన్న, మల్లేష్, బాబు, అమర్, వెంకటరెడ్డి, మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని మార్గదర్శి కాలనీలో భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను గురువారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి దర్శించుకున్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శ్రావణ్, మహేష్, నాగరాజు, ప్రవీణ్ , నానవల జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, విప్లవ్, నగేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



హైదరాబాద్‌లోని కొత్తపేట, మోహన్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవాలయంలో గురువారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత కార్పొరేటర్ పవన్‌తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ- సంతోష్ నగర్



మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల చైర్మన్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, సెక్రెటరీ ఎమ్. కృష్ణ కుమార్, జైంట్ సెక్రెటరీ ఎంపి వాసుదేవరావు, ట్రెజరర్ జై. సుధాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హనుమంతరావు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఐవీఎఫ్ అధ్యక్షులు, టూరిజం మాజీ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త, హైదరాబాద్ రేంజ్ డీఐజీ (జైల్) డాక్టర్ దుదిల్ల శ్రీనివాస్ డిఐజి (జైల్) హైదరాబాద్ రేంజ్‌లు, బీజేపీ రాష్ట్ర సెక్రెటరీ ఉమా రాణి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఐటీసి తెలంగాణ తోట కిరణ్ కుమారి, లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధూల్ పేట్



ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్, ఆర్ఎంఓలు, సిబ్బంది, యంత్రాంగం బతుకమ్మ దాండియా ఆడి సందడి చేశారు.

ప్రజా ఏక్తా పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సింగ్ రావు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వి నర్సింగ్ రావును ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ప్రకటించారు గురువారం మహారాజ్ గంజ్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బోనాల శ్రీనివాస్‌ను నర్సింగ్ రావు కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నికల బరిలో కార్వాన్ నుంచి తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞుడనని, భారీ మెజారిటీతో గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ నర్సింగ్ రావును శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి ఆల్ ద బెస్ట్ చెప్పారు ఈ కార్యక్రమంలో కావలి డేనియల్, వెంకటేశ్వర్లు, అంజి, గోనెసంచుల కృష్ణ, రాకేష్, రాహుల్, రాయికోడ్ కిషన్, కే నాగేష్, వి నవీన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

దసరా సమ్మేళనం, జమ్మిపూజకు వీహెచ్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో ఐదవ రోజు శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవిగా మహంకాళి అమ్మవారిని అలంకరించారు. దుర్గా హెూమాలు, సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. దసరా సమ్మేళనం ,జమ్మిపూజ , రావణదహన కార్యక్రమాలకు రావాలని మాజీ రాజ్యసభ సభ్యులు వి . హనుమంతరావును దేవస్థానసేవ సమితి చైర్మెన్ పి . జ్ఞానేశ్వర్ గౌడ్ , వైస్ చైర్మెన్ జి లక్ష్మణ్ గౌడ్ చీఫ్ అడ్వైజర్ కె దుర్గప్రసాద్ రెడ్డి, దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు వై శంకర్ గౌడ్ , పి గిరిధర్ గౌడ్ ,వైస్ ప్రెసిడెంట్ రంగంపల్లి రాజు , జనరల్ సెక్రెటరీ బింది మల్లికార్జున్ గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ ,సెక్రటరి చెంగలి సుధాకర్ ,అర్గనైజింగ్ సెక్రటరి దొమకొండ కిశోరె తదితరులు పాల్గొన్నారు.

రూ.11 లక్షల 25 వేల నగదు పట్టివేత

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎన్నికల కోడ్ కు సంబంధించి వాహన తనిఖీల్లో భాగంగా నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నారాయణగూడ స్మశాన వాటిక ఎక్స్ రోడ్డు వద్ద రూ.11 లక్షల 25 వేల నగదును పోలీసులు పట్టుకు న్నారు. ఎస్ఐ షేక్ షఫీ తెలిపిన వివరాల ప్రకారం.. స్మశాన వాటిక దగ్గర వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 09 ఎఫ్ సీ 4892 నెంబర్ కలిగిన వైట్ కలర్ యాక్టివా స్కూటీపై వెళ్తున్న ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో ఆ వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా లెక్కలో లేని రూ.500 నోట్ల కట్టలు ఉన్న పెద్ద బ్యాగు దొరికింది. అతన్ని విచారించగా అతను అమీర్ పేట్ ప్రాంతానికి చెందిన ప్రయివేటు ఉద్యోగి రాజేష్ కుమార్ అని, వయస్సు 52 ఏండ్లు అని తేలింది.అతని వద్ద దొరికిన మొత్తం డబ్బు రూ.11 లక్షల 25 వేలను సీజ్ చేసి ఐటి శాఖకు అప్పగించారు. ఈ మేరకు వ్యక్తి స్కూటర్‌ను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి పూర్తి వివరాల కోసం విచారిస్తున్నట్టు ఎస్ఐ షేక్ షఫీ తెలిపారు.

**NOTICE U/Sec, 21 Rule 22 CPC
IN THE COURT OF THE
PRINCIPLE SENIOR CIVIL
JUDGE :: ONGOLE
E.P.No.61 / 2022
In
O.S.No.755/2011**

Between:
Kolli Gopala Krishna. .....DHR
And
Kalicheti Narasa Reddy (died) and others.. ... JDRS

To (JDR3)
Dr. Kalicheti Murali Mohan Reddy, S/o Late Narasa Reddy, R/o Plot No.18, S.V. Road, Alexandar Road, Hari Hara Kala Bhavan, Secunderabad.
And
Kalicheti Murali Mohan Reddy, S/o Late Narasa Reddy, Plastic Surgeon, Yasodha Hospital, Hyderabad.

పై నంబరు EP లో DHR మీకు నోటీసులు పంపగా మీరు నోటీసు తీసుకొనకుండా ఉద్దేశ్య పూర్వకముగా కాలయాపన చేయుచున్నందున, కోర్టువారు మీనోటీసు నిమిత్తం తే.31.10.2023దికి వాయిదా వేసియున్నారు. కావున మీరు తే.31.10.2023 దిన ఉదయం గం.10.30నిలకు స్వయము గా గాని, మీ వకీలుద్వారా గాని పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు తెల్పుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి అనుమతి మేరకు వాయిదా తే.31.10.2023 దిన

ONGOLE
Dt:12-10-2023

పవని శ్రీరామయ్య, బి.ఎ., బి.యల్.,
అడ్వకేట్, ఒంగోలు,
Cell No. **9247777318**
లాయరు పేట, ఒంగోలు,
ప్రకాశం Dist. (AP)

**IN THE COURT OF THE
HON'BLE III ADDL JUNIOR
CIVIL JUDGE,
AT:: RANGA REDDY DISTRICT
AT NTR NAGAR
O.S.NO 275 OF 2021**

Between:-
BANK OF INDIA
Mansoorabadn Branch
Hyderabad ...Plaintiff-Bank
AND
Mr. Mohammed Ahmed
S/o. Mohd. Basheer
Aged: about 38 yrs, Occ: Business
R/o. H.No.11-21-1937
NTR Nagar, LB Nagar
R.R.Dist

Second Address:
Mr. Mohammed Ahmed
S/o. Mohd. Basheer
Aged: about 38 yrs, Occ: Business
R/o. H.No.11-21-804
NTR Nagar, LB Nagar
R.R.Dist .....Defendant

Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs. 43,400/- together with interest and costs. The said suit stands posted to 30-10-2023 for your appearance either in person or through your advocate at 10.30 AM. If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte.

By Order of the Court
S/d.
M. Saidaiah
M. Devender Reddy
Advocates
Plot No.204, 2nd Floor, Sri Nilaya Residency, Green Park Colony Karmanghat, Hyderabad
Counsels for Plaintiff

**IN THE COURT OF THE HON'BLE III
SENIOR CIVIL JUDGE RANGAREDDY
DISTRICT COURTS AT: L.B. NAGAR**

O.S. No.2476 of 2018

Between:
M/s. UCO BANK Karmanghat Branch Hyderabad Rep by it's Branch Manager, Mr. BVK Prasad S/o. Krishnamurthy, Aged about 58 years, R/o. Hyderabad. ...PLAINTIFF
AND
M/s. Arya Studios Rep by its Partners & others ...DEFENDANTS
To:
1. M/s. Arya Studios Rep by its Partners # Plot No.45, H.No.10-1-7/E, II Floor, Srinivasa Colony, Back side lane of , Sri Chaitanya Techno School, Karmanghat, Saroor Nagar, Ranga Reddy District-500079. **...Defendant No.1**
2. Mr. Arya Vardhan Raaz
S/o.Mr. Gureeji Raaz, Aged about 29 years, Occ: Business, # Plot No.45, H.No.10-1-7/E, II Floor, Srinivasa Colony, Back side Lane of Sri Chaitanya Techno School, Karmanghat, Saroor Nagar, Ranga Reddy District-500079. **...Defendant No.2**
3. Mr. Rajesh Sagani,
S/o. Mr. Konda Babu Sagani, Occ: Business, R/o. Plot No.137, Subhashnagar, IDA, Jeedimetla, Qutubullapur, Medchel Malkajgiri Dist-55. **...Defendant No.3**

Please take notice that the Plaintiff/Bank filed above suit against the defendants for recovery of an amount of **Rs.8,91,750/-.** The said suit is posted to 08-11-2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on **08-11-2023 at 10-30 AM** either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
M/s. N.V. SUBBA RAJU
V ILENDER
Advocates
H.No.6-4-471, 2nd Floor, Krishna Nagar Colony, Bholakpur, Secunderabad-80. Mobile:9246580178.

**COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE
YADADRI-BHONGIRI DISTRICT
AT: CHOUTUPPAL
O.S.No.263 of 2023**

Between :-
Chintakula Rama Krishna Son of Late Ch Veerabadra Rao
R/o. H.No.5-162/4. Road No.5
Mallikarjuna Colony. Old Boinpally
Tirumalagiri Secunderabad
Telangana 500011 and another .....Plaintiffs
And
Yadadri-Bhongiri District Telangana State-508252 and others ...Defendants

To
All Concerned

Take notice that the Plaintiffs has filed the Suit bearing O.S.No.263 of 2023 for declare the Plaintiffs are the legal heirs of deceased Late Chintakula Nagewari Devi and the schedule property. The said OS is posted on 30.10.2023 for appearance in the said court at 10.30 AM in default; the matter will be taken up heard and decided exparte in your absence. This Notice is issued as per the direction of the Hon'ble Court.

SCHEDULE PROPERTY
All that undivided share of open plot bearing No.580 land admeasuring 200 square yards in Survey No.744 of Ganesh Regency Park situated at Malkapur Village, Choutuppal Mandal Yadadri-Bhongiri District Telangana State and bounded by:
North : Plot No.579
South : Plot No.581
East : 40' Wide Road
West : Plot No.573

Sd/-
P. Nageshwara Rao
Advocate
Plot No. 22/B, Road No.9, Gowathaminagar, Vansathalipuram
Hyderabad - 500 070.
Cell 9866172136

**IN THE COURT OF THE
HON'BLE I ADDITIONAL
JUNIOR CIVIL JUDGE CUM
XII ADDL. M.M. COURT,
AT : REJENDRANAGAR
O.S. NO. 83 OF 2022**

BETWEEN:
Smt. Bantu Nagamani, W/o. Late Bantu Sudharshan & Others ....Plaintiffs
AND
1. The Tahsildar, Rajendranagar Mandal Revenue Office, Rajendranagar, R.R. Dist
2. All Concerned ....Defendants

To,
ALL CONCERNED

NOTICE
Please take notice that the petitioner herein filed the above Suit for seeking declaration to declare them as the legal heirs/successors of Late Sri Bantu Sudharshan the Husband of plaintiff No. 1 and father of Plaintiffs No. 2 to 4 died on 21-06-2021 leaving behind the petitioners as his legal heirs and the matter is posted on 02.11.2023 by the Hon'ble court to receive the objections from the all concerned and respondent. You are hereby directed by Hon'ble court to appear before it at 02.11.2023 at 10.30 AM Hours.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such direction, they may put forth their objections before the Hon'ble Court on **02.11.2023 at 10.30 A.M.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

(BY ORDER OF THE HON'BLE COURT DATED 03.10.2023)
V.Ashwani Kumar,
T.Radhakrishna - Advocate
12-11-1412/3, Boudha Nagar, Warasiguda, Secunderabad - 500 061.
Cell: 9849443409
COUNSEL FOR THE PETITIONERS

తేదీ: 20-10-2023

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీమతి వై.మహేశ్వరి @మహేశ్వరి అల్లెటి అనువారు దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎల్.మినదాను వారి పేరుప నొసర్స్ చున్నుమియా మరియు 8 ఇతరులచే ఎస్ఆర్ఓ, మేడ్చల్ వద్ద ఒరిజినల్ రిజిష్టర్డు సేల్‌డీడ్ పత్రం నెం.**10212/1990** తేది.20.11.1990 మరియు ఎస్ఆర్ఓ, మేడ్చల్ వద్ద సంబంధిత ఒరిజినల్ రిజిష్టర్డు సేల్‌డీడ్(లింక్) పత్రం నెం.**4945/1998** తేది. 31.07.1998 రెండును తప్పిపోయినదిగా ఆమె తెలియ జేస్తున్నారు. ఒకవేళ పై పేర్కొన్న పత్రం ఎవరికైనాను కనిపిస్తే దానిని దిగువ పేర్కొన్న ఆఫీసులో తెలియజేయాలి/ అందజేయాలి. నా క్లయింట్ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తనఖాపెట్టి రుణం పొందాలను కుంటున్నట్లు పేర్కొన్నారు. సదరు లావాదేవీలపైగల ఏదేని క్లెయిం/ఆసక్తి/ వివాదాలకు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, వాటిని ఈ ప్రచురణ తేది నుండి 7(ఏడు) రోజుల్లోపు క్రింది సంతకందారుని తెలియజేయాలి, విఫలం చెందితే, తదుపరి క్లెయింలు/అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవు మరియు నా క్లయింట్ ఆదే విధంగా కొనసాగుతారు.

ఆస్తి యొక్క షెడ్యూలు:
దేవేందర్ కాలనీ, కొంపల్లి గ్రామం & గ్రామపంచాయతీ, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వేనెం.లు 44/ఏ, 44/సి, 44/డి మరియు 45లోని 100చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్‌నెం.6 మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం:సర్వే నెం.44/పార్ట్, దక్షిణం:21' వెడల్పు రోడ్డు, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5.

ఏ.ఎల్.కె.కుమార్, అడ్వకేట్
ఇ.నెం.34-14, రోడ్ నెం.2.
వివేకానందపురం, సైనిక్‌పురి పి.ఓ.,
హైదరాబాద్-500094
ఫోన్: 0701386135

**IN THE COURT OF THE
HON'BLE I ADDL. JUNIOR CIVIL
JUDGE SANGAREDDY
DISTRICT AT SANGAREDDY
I.A No. 709 OF 2021
IN
OS.NO. 876 OF 2021**

Between:
Monika and another ....Petitioner/Plaintiff Nos.1 & 2
And
Bulkapuram Vidhyam Reddy & Others ......Respondent/Defendant Nos.1 to 12

To
7. P.Vasudeva Reddy S/o Late. P. Joga Reddy, Aged about 65 yrs, Occ: Business, R/o: H.No: 2-19-90, Kalyanpuri, Uppal, Hyd, Telangana.
Respondent/Defendant No. 7

Please take notice that the above named petitioners/plaintiffs herein filed the above suit for partition and separate possession in agriculture land admeasuring Ac. 1-25 gts in Sy. No. 154/A, situated at Patighanapur village, Patacheruvu Mandal, Sanga Reddy District, Telangana. The Hon'ble Court directed you should appear on **31-10-2023 at 10.30 Am** by in person or through advocate with due objections. If any failing which the matter decided as issue of legal heir certificate infavour of the plaintiff by the Hon'ble Court to deeming that there are no objections in the petitioners/plaintiffs matter.

// BY ORDER OF THE COURT//
R.Vishnu Vardhan Reddy
(TS/1852/2005),
G-4, SHR APEX,
Ganga Enclave, Pet Basheerabad, Quthbullapur, Hyderabad-500067.

**IN THE COURT OF THE
HON'BLE II ADDL.JR CIVIL
JUDGE CUM VII ADDL.M.M
COURT, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
OS.No. 638 OF 2023**

Between:
Smt.V.A.Sai Geetha, w/o V. Ananda Raj, 33 Years, House wife, R/o 2-2-3/147, T.R.T 138 Vidya Nagar, Hyd. .....Plaintiff
AND
1)Md.ARSHAD S/o Areef, 28 Years Bussiness, R/o H.No: 4-100, Narayana pur, Yadadri Bhuvanagiri Dist
2) ALL CONCERED ....Defendants

Please take notice that the above named Plaintiff had filed the above suit against Defendants for suit for Declaration of Title by way will Document. In the above suit as you all concern Defendants are the Hon'ble court given order of publication taking the notice, thus this Hon'ble Court was pleased to order notice through substitute service, by publishing the same in the News Paper. Thus, take notice that the above suit is posted to 30.10.2023 for your appearance.
Therefore please take notice and appear in person or through Advocate before this IN THE COURT OF THE HON'BLE II ADDL.JR CIVIL JUDGE CUM VII ADDL.M.M COURT, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR on **30.10.2023 at 10.30 AM.** Failing which the matter will be adjudicate in your absence. Hence this notice.

// **By Order of Court**//
B.KAMALAKAR.
Advocate
Flat No. 502, H.NO 215, Hills Colony, Vanasthlipuram
Hyderabad, 500070
9676673769.

**IN THE COURT OF THE
HON'BLE JUDGE, PRINCIPAL
RENT CONTROLLER,
CITY SMALL CAUSES COURT,
AT HYDERABAD
RC. No. 117 of 2023**

Between:
Smt. K.S. Nandini .....Petitioner
AND
Narsimha Reddy .....Respondent

To,
NARSIMHA REDDY, S/o. Not Known to Petitioner, Aged: 52 years, Occ.: Business, R/o. 1-10-195/1/A, II Floor, Ashok Nagar X Road, Hyderabad,T.S.

PLEASE TAKE NOTICE that the above named Petitioner has filed the above R.C. for seeking Eviction against the respondent in respect of petition schedule property, the same is stand posted to **07-11-2023 at 10:30 a.m.** for your appearance. You are hereby summoned to appear in the court of Pri. Rent Controller, City Small Causes Court at Hyderabad, in person or through Advocate, failing which the matter will be heard and decided as per the law.

//By order of the Hon'ble Court//
K.S. SRINIVAS
Advocate
Office at Flat No.202, Swagruha Srilaxmi Aprts., 2-2-1105/4/2, Tilak Nagar Hyderabad-500 044.
Cell No.90148 92428

**IN THE COURT OF HON'BLE
XXVII ADDITIONAL
CHEIF JUDGE,
CITY CIVIL COURT,
AT SECUNDERABAD
G.W.O.P. NO. 6 OF 2023**

BETWEEN :-
PRATIBHA AGGARWAL & 2 OTHERS .....PETITIONERS
AND
DILIP KUMAR REDDY THUMMA & ANOTHER .....RESPONDENTS

To
ALL CONCERNED

NOTICE
Please take notice that the Petitioners have filed the above G.W.O.P. seeking a) To DECLARE the Petitioner No.1 as the Guardian of Petitioner Nos.2 & 3 .b) To Grant permission to the Petitioner No.1 to alienate the Schedule Property on behalf of Petitioner Nos.2 & 3 in favour of Mr.Dilip Kumar Reddy Thumma. The Hon'ble Court had posted the above G.W.O.P. on 13.11.2023 to receive the objections from persons opposing.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble XXVII Additional Civil Judge, City Civil Courts, at: Secunderabad on **13.11.2023 at 10:30 AM** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
SUJITH JAISWAL
ADVOCATE
Hyderabad

**IN THE COURT OF THE HON'BLE
II ADDL. JUNIOR CIVIL JUDGE
CUM SPECIAL MOBILE
MAGISTRATE
AT SANGAREDDY**
OS.NO. 1771 OF 2022

Between:
Mohd Moulanna and others ... Plaintiffs
And
Shaik Moinuddin and others ... Defendants

NOTICE
To
1. Mohd Ismail S/o. Late Mehtab and Malan Bee, Aged about 50 years, Occ: Pvt Service
2. Mohd Akbar S/o. Mehtab and Malan Bee Aged about 48 years, Occ: Business Both are R/o. H.No:43-329N/3, Dr. Krishna Nag- ar, Moula Ali, Hyderabad-500040
3. Sanvli W/o. Nazeeruddin D/o. Mehtab and Malan Bee, Aged about 42 years, occ: Household,
4. Banu W/o. Mohd Saleem D/o. Mehtab and Malan Bee, Aged about 40 years, occ: Household,
5. Hameeda W/o. Momin Miya D/o. Mehtab and Malan Bee Aged about 38 years, occ: Household,
6. Faimida W/o. Abdul Gafoor D/o. Malan Bee, Aged about 35 years, Occ: Household,
7. Zaheda D/o. Malan Bee Aged about 36 years, occ: Household, All are R/o. H.No:43-329N/3, Dr. Krishna Nagar, Moula Ali, Hyderabad-500040

It is hereby informed that the above plaintiffs have filed a Suit for partition and separate possession of the suit schedule property and declaration of regd sale deeds as null and void and not binding on plaintiffs against you all i.e., defendant no.14, 15, 18, 19, 20, 21 and 22 and others vide OS No:1771 of 2022 on the file of the Hon'ble II Addl Junior Civil Judge cum Special Mobile Magistrate, Sangareddy and the same is stand posted to 30/10/2023 at 10.30 AM for your appearance. If you fail to appear before the referred Court on the said date, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT//
M.Iqbal Miya
Advocate
Sangareddy.
Cell: 9440568267

**BEFORE THE MICRO & SMALL
ENTERPRISES FACILITATION
COUNCIL (MSEFC) RANGA
REDDY REGION :: HYDERABAD
CASE NO.724/MSEFC/2022**

Dispute Between :
M/s. Sri Ganesh Forwarder, Plot No : 18/A H.No : 7-1-644, 2nd Floor, Opposite Raythu Bazar, Sundar Nagar, Erragadda, Hyderabad, Telangana - 500038. .....CLAIMANT
Vs
M/s. Tew Automation Pvt Ltd, H.No.44/A.SR Nagar, Hyderabad - 500038

NOTICE
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbiration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC. S-31, Second Floor, Integreated District offices complex (IDOC), Collectorate, Rangareddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Rangareddy District -Pin code - 501510 on 28.10.2023 at 2.30 PM. In case of non - compliance the said claim will be decided on merits by council.

//BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGAREDDY//

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Kotha Murali, S/o. K. Yellaiah, aged about 52 years, Occupation: Auto Driver, R/o. H.No.3-16-99/18, Venkat Reddy Nagar, Ramanthapur, Hyderabad,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-
All that the piece and parcel of Plot No.B-8, in Survey Nos.759, 760, 761, 807 and 862, admeasuring 130 square yards or 108.68 square meters, Situated at Chowdariguda Hamlet of Korremula Village, Chowdariguda Grampanchayath, Ghatkesar Mandal, Ranga Reddy District and bounded by:- **North** : Neighbor's Land, **South** : 30" Wide Road, **East** : Plot No.87, **West** : Plot No.89, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

**IN THE COURT OF THE
HON'BLE I ADDLL. SENIOR
CIVIL JUDGE CUM CHIEF
METROPOLITAN MAGISTRATE
CUM I ADDL. SENIOR
CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT: L.B. NAGAR
E. P. NO. 108 OF 2022
In
O. S. No. 954 of 2019**

Between:
Chelli Gopinath .....Decree Holder
AND
T. Narayana Murthy & others .....Judgement Debtors

To
1. T. Narayana Murthy S/o late Thadi Nerellu Aged: 64 years, Occ: Business
2. T. Janardhan S/o late Thadi Nerellu Aged 65 years, Occ: Business
3. T. Ramana Murthy S/o late Thadi Nerellu Aged: 64 years, Occ: Business All R/o R/o. H. No. 10-3-761/44/B Vijayanagar Colony Hyderabad.
Judgment Debtors No. 1,2 & 3

Please take Notice that the Above E.P. No. 108 of 2022 filed against you the E.P. for the Judgment Debtors to execute the Registered sale deed in favour of decree holder in respect of the schedule of property under order 21 Rule 34, R/w. Sec 151 of C.P.C, the E.P. is pending before the in the court of the Hon'ble Ist Addl. Senior Civil Judge cum Chief Metropolitan Magistrate cum I Addl. Senior Civil Judge Ranga Reddy Dist at L.B. Nagar the court was pleased to ordered on 22-09-2023 in E.P. No. 108 of 2022 in O.S. No. 954 of 2019 and you are hereby called upon to appear in the court on **07-11-2023** that day at 10.30 AM either in person or through an Advocate. If you failed to attend the Court on that day the suit will be disposes as Ex-Party against you the all concerned.

// BY ORDER OF THE HON'BLE COURT//
S/d
Mrs JYOTHI
Advocate
M/s ASHOK LAW GROUP
101 ShaktSai Complex Chapel Road, Abids, Hyderabad. 500001-
9989083345

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Cheruku Nagaraju, S/o. Cheruku Kashinath, aged about 37 years, Occupation: Employee, R/o. H.No.2-87, Jalalpur Village, Pochampally Mandal, Nalgonda District**, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-
All that the piece and parcel of House bearing No.2-2-168, PTI No.1030201343, admeasuring an area of 54.4 square yards or equivalent to 45.47 square meters, with a plinth area of 300 square feet of RCC, Situated at Nagole Village, Uppal Mandal, under GHMC Hayathnagar Circle, Medchal-Malkajgiri District and bounded by:- **North** : 8" Wide Gully, **South** : House belongs to Ch. Yougender, **East** : House belongs to Dhanraju, **West** : 5" Wide Gully, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

**IN THE COURT OF THE
HON'BLE I ADDL. JUNIOR CIVIL
JUDGE SANGAREDDY
DISTRICT AT SANGAREDDY
OS.NO. 876 OF 2021**

Between:
Monika and another ....Plaintiff Nos.1 & 2
And
Bulkapuram Vidhyam Reddy & Others ......Defendant Nos.1 to 12

To
7. P.Vasudeva Reddy S/o Late. P. Joga Reddy, Aged about 65 yrs, Occ: Business, R/o: H.No: 2-19-90, Kalyanpuri, Uppal, Hyd, Telangana.
Defendant No. 7

Please take notice that the above named plaintiffs herein filed the above suit for partition and separate possession in agriculture land admeasuring Ac. 1-25 gts in Sy. No. 154/A, situated at Patighanapur village, Patacheruvu Mandal, Sanga Reddy District, Telangana. The Hon'ble Court directed you should appear on **31-10-2023 at 10.30 Am** by in person or through advocate with due objections. If any failing which the matter decided as issue of legal heir certificate infavour of the plaintiff by the Hon'ble Court to deeming that there are no objections in the plaintiffs matter.

// BY ORDER OF THE COURT//
R.Vishnu Vardhan Reddy
(TS/1852/2005),
G-4, SHR APEX,
Ganga Enclave, Pet Basheerabad, Quthbullapur, Hyderabad-500067.

**IN THE COURT OF THE
HON'BLE I ADDITIONAL JUNIOR
CIVIL JUDGE CUM
XII ADDL. M.M. COURT,
AT : REJENDRANAGAR
O.S. NO. 153 OF 2022**

BETWEEN:
Smt. Nandigani Vanitha, W/o. Padma Reddy & others ....Plaintiffs
AND
1. The Tahsildar, Mandal Revenue Office, Narsingi Village, Rajendranagar Mandal, Ranga Reddy Dist
2. All Concerned ....Defendants

To,
ALL CONCERNED

NOTICE
Please take notice that the petitioner herein filed the above Suit for seeking declaration to declare them as the legal heirs/successors of Late Sri Mogili Narsimha Reddy the father of plaintiffs died on 24-11-2007 and the Mother of plaintiffs Late Smt. Mogili Sugunamma died on 12-11-2020 leaving behind the petitioners as their legal heirs andthe matter is posted on 02.11.2023 by the Hon'ble court to receive the objections from the all concerned and respondent. You are hereby directed by Hon'ble court to appear before it at 02.11.2023 at 10.30 AM Hours.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such direction, they may put forth their objections before the Hon'ble Court on **02.11.2023 at 10.30 A.M.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

(BY ORDER OF THE HON'BLE COURT DATED 03.10.2023)
V.Ashwani Kumar,
T.Radhakrishna - Advocate
12-11-1412/3, Boudha Nagar, Warasiguda, Secunderabad - 500 061.
Cell: 9849443409
COUNSEL FOR THE PETITIONERS

**SHOW CAUSE NOTICE
IN THE COURT OF THE HON'BLE
PRINCIPAL DISTRICT JUDGE
AT JAGTIAL.
I.A.NO. 704 OF 2023
IN
O.S.No. 8 of 2023.**

Between:
Union Bank of India, (formerly known as Andhra Bank) Branch: Gollapally, represented by its Branch Manager, ...Petitioner/Plaintiff-Bank.
AND
The Authorized Representative Stree Nidhi Credit Cooperative Federation Ltd.,502, Hyderabad-500004 and others ....Respondents/Defendants.

To
The Authorized Representative Stree Nidhi Credit Cooperative Federation Ltd.,502, 5th Floor, Hermitage Office complex, HMDA Building, Hill Fort Road, Adarsh Nagar, Hyderabad-500004, is the Respondent No. 1

Whereas the above named petitioner has filed a petitioner U/O XXXVIII RULE 5 C.P.C. and the same is **posted to 30-10-2023** for your appearance and counter.

Your are hereby required to appear before this court on the above date **30-10-2023 at 10-30 A.M.** either in person or through pleader to answer the claim failing which the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Date: 19-10-2023
Sd/-
Rachakonda Narender,
Advocate for Plaintiff-Bank
H.No. 1-4-225, Jawahar Road, JAGTIAL-505 327. Cell: 80744 55022

Form No.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
**IN THE COURT OF THE HON'BLE
PRINCIPAL DISTRICT JUDGE
AT JAGTIAL.
O.S.No. 8 of 2023.**

Between:
Union Bank of India, (formerly known as Andhra Bank) Branch: Gollapally, represented by its Branch Manager, ...Plaintiff-Bank.
AND
The Authorized Representative Stree Nidhi Credit Cooperative Federation Ltd.,502, Hyderabad-500004 and others ....Defendants.

To,
The Authorized Representative Stree Nidhi Credit Cooperative Federation Ltd.,502, 5th Floor, Hermitage Office complex, HMDA Building, Hill Fort Road, Adarsh Nagar, Hyderabad-500004, is the Defendant No.1.

Whereas the Plaintiff-Bank has instituted a suit against you and other Defendants for Suit For Recovery of an amount of Rs. 1,85,54,900/- You are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all such questions. On the **30-10-2023 at 10-30 A.M.** In the forenoon to answer the claim and further you are hereby directed to file on the day Written statement of your defense

Take notice, that in default of your appearance on the day before mentioned, the suit will be determined in your absence.

//BY ORDER OF THE COURT//
Date: 19-10-2023
Sd/-
Rachakonda Narender,
Advocate for Plaintiff-Bank
H.No. 1-4-225, Jawahar Road, JAGTIAL-505 327. Cell: 80744 55022

**IN THE COURT OF THE
HON'BLE, PRL. SENIOR CIVIL
JUDGE:: R.R.DISTRICT
AT L.B.NAGAR.
O.S.No. 1512 of 2018.**

Between:
G. Pavan Kumar S/o Dr. GS Salvapati, Aged about 32; years, Occ: Pvt. Service, R/o H.No. 2-4-1871, Road No.9, Snehapuri Colony, Nagole, Hyderabad, rep. by his GPA Holder Dr. GS Salvapati S/o late G.Purnachandra Sharma, aged 75 years, Occ: Doctor, R/o Plot No.10, H.No. 1-11-130/4, Srinagar colony, Uppal, Hyderabad. .....Plaintiff.
AND
A.Narsimha Reddy & others. ... Defendants.

To
D-5: Smt. P. Rajuyalaxmi W/o Durga Rao, Aged about 63 years, Occ: Housewife, R/o 3/7, Kodioparthivasi Street, Pedana, Krishna District, A.P.

Please take notice that the Plaintiff herein filed the above suit against you and others for rectification of Regd. Sale Deeds in respect of schedule property. The said suit posted to 22-11-2023 for your appearance.
Therefore you are hereby informed to appear before the Hon'ble. Senior Civil Judge, R.R. District, at LB Nagar on **22-11-2023 at 10.30** A.M, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE OF PROPERTY
All that the Plot No. 22, adm., 300 Sq. Yards in Sy.Nos. 102, 110, 111, 122, situated at Almasguda village, Saroornagar Mandal, RR District, and bounded by:
NORTH : Plot No. 23.
SOUTH : Plot No. 21.
EAST : Plot No. 29.
WEST : 25' wide road.

(BY ORDER OF THE COURT)
G SUDHAKAR REDDY B.A.,LL.B.
ADVOCATE
Phone: 9848470673
Plot No.131, Sai Ram Nagar Colony, Opp:A.P.S.E.B. Sub-Station, Champapet, Hyderabad - 500 079.

**IN THE COURT OF THE
HON'BLE ADDL. JUNIOR CIVIL
JUDGE: - CUM- VII ADDL.
METROPOLITAN MAGISTRATE:
RANGA REDDY DISTRICT:
AT: HAYATHNAGAR
O.S.NO. 792 OF 2023**

Between:-
Myadam Sukeshni .....Plaintiff
AND
The Tahasildar of Hayathnagar Mandal & another .....Defendants

To
All Concerned ...Defendant No.2

NOTICE
Please take notice that the Plaintiff herein have filed the above suit against the Defendants for declaration of title and to declare the plaintiff is the legal heir of deceased Late M.B. Ramdev, S/o. Late. M. Babaiah and Late Myadan Sarojini, W/o. Late M.B. Ramdev, who is the absolute owner and possessor of the below mentioned property. The above case is posted to on 08-11-2023 for any objection.
Therefore the general public are hereby informed that if anybody having objections, you may appear before the Hon'ble Addl. Junior civil Judge-cum- VII AMM, Ranga Reddy District, at Hayathnagar on **08-11-2023 at 10:30 A.M.** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE OF PROPERTY
All that piece and parcel of House bearing No. A/212, situated at E W S Quarters, Phase-II, Vanastalipuram Residential complex in Survey No. 201, Sahebnagar Kalan Village, Hayathnagar mandal, Ranga Reddy Dist., under Registration sub- District Hyderabad East in Vanastalipuram, L.B. Nagar, Municipality admeasuring total 50.00 sq mtrs, equivalent to 60.00 Sq. yards and having the plinth areas (built up ares 23.42 sq. mtrs 28.00 sq. yards) and bounded by:
East : A/211 E M S phase-II
West : A/213 E M S phase-II
North : A/247 E M S phase-II
South : 6.00 M wide road

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. KARLA RAMA KRISHNA REDDY Advocate.
O/0, H.No. 4-6-97, Rambagh Athapur, Rajendranagar Mandal, R.R.District-500 048.
Cell No. 9032009082

**COURT NOTICE
IN THE COURT OF THE
HON'BLE XIV ADDITIONAL
CHIEF JUDGE,
CITY CIVIL COURT:
AT HYDERABAD
O.S. No. 457 of 2014**

Between:-
1. Mrs. K. Malathi Singh
2. Mr. K. Ananth Singh
3. Mr. K. Naresh Singh .....Plaintiffs
AND
1. M/s. Beccun Infrastructure Limited.
2. M/s. Lotus Gruha Private Limited.
3. Mr. Sabza Ali
4. M/s. Piyush Kumar Kamal Kumar
5. M/s. Santh Shri Asaramji Ashram Trust
6. Mr. Dhananjay Singh
7. Mr. B. Eswarlal
8. Mr. Routhu Venkateshwara Rao
9. Mr. Routhu Vakula Mala .....Defendants

To
(1) Mr. DHANANJAY SINGH S/o. late K. Ajit Singh, R/o. Flat No.205, B-Block, Airbus Apartment, D.No.3-5-585, Narayanaguda, Hyderabad – 500029. (DEFENDANT No.6)
(2) Mr. B. ESWARLAL S/o. Sri. Babulal, R/o. H.No.3-6-541/3, Domalguda, Himayathnagar, Hyderabad – 500029. (DEFENDANT No.7)
(3) Mr. ROUTHU VENKATESHWARA RAO, S/o. Routhu Papa Rao, R/o.10-2-289/104 (old) 108 (New), Shanti Nagar, Masab Tank, Hyderabad – 500028. (DEFENDANT No.8)
(4) Mrs. ROUTHU VAKULA MALA W/o. Routhu Venkateshwara Rao, R/o. 10-2-289/104 (old) 108 (New), Shanti Nagar, Masab Tank, Hyderabad – 500028. (DEFENDANT No.9)

TAKE NOTICE THAT the Plaintiffs herein have instituted the above Suit OS No. 457 of 2014 for damages and perpetual Injunction against the Defendants No.1 & 2. You have been arrayed / impleaded as Defendants No.6 to 9 in the above Suit and the Suit is posted to 09.11.2023 for your appearance, if any.
Hence, you are hereby directed to appear either in person or through Advocate before the Hon'ble XIV Additional Chief Judge, City Civil Courts, Hyderabad on **09.11.2023 at 10.30 A.M.,** failing which, the matter will be decided against you as per Law.

(BY THE ORDER OF THE COURT)
HARVIR SINGH
J. DAMODAR
Advocates
Mobile : 99599-96656

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | అక్టోబర్ 20, 2023 | www.navatelangana.com

కాలనీ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కృషి ..



కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాలనీల అభివృద్ధి సంక్షేమం కొరకు బీఆర్ఎస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస నగర్ కమ్యూనిటీ హాల్లో రాజా నగర్, రాజా శ్రీనివాస నగర్ , బ్యాంక్ కాలనీ, మిర్యాలగూడ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ , మాజీ మున్సిపల్ చైర్మెన్ గుడిమెట్ల సూర్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు టిఎన్.కృష్ణగౌడ్, మురళీధర్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి హుడా డైరెక్టర్ వీరేశం యాదవులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు మరియు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి ఆశివదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజగిరి నియోజకవర్గం 139 ఆనంద్ బాగ్ డివిజన్ PVN కాలనీ Loins club లో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో MBC చైర్మన్ శ్రీధర్ గారితో కలసి పాల్గొన్న BRS పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ BRS పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ నాపై నమ్మకం ఉంచి మల్కాజిగిరిలో సేవ చేసే అవకాశం ఇచ్చారని, ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లపుడూ కృషి చేస్తానని స్పష్టం చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేడు BRS మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి 139 డివిజన్‌లోని వసంతపురి వల్లభ గణపతి ఆలయంలో స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించాను. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ వర్ధమాన జానపద గాయని ముకుంద హాజరై జానపద గీతాలతో యువతను ఉర్రూతలూగించారు. ఈ బతుకమ్మ వేడుకలకు విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి పూలతో చేసిన బతుకమ్మలతో ఆటపాటలతో కళాశాల ఆవరణం సందడిగా మారింది. బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రాముఖ్యతను విద్యార్థులు నృత్య, నాటక రూపము ద్వారా చూపరులను ఆకట్టుకున్నారు. కళాశాల అధ్యాపకులు దాండియా నృత్యంతో బతుకమ్మ పండుగ యొక్క ప్రతిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం రంగురంగు పూలతో బతుకమ్మను చక్కగా పేర్చిన విద్యార్థుల బృందానికి ప్రోత్సాహకంగా కళాశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జై నర్సింహారెడ్డి, కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఆర్ లోకనాథం, కన్వీనర్ సౌమ్య, పలు విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం..



కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం అనుసరించవలసిన విధి విధానాలను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బూత్ కమిటీ కార్యకర్తలకు క్షుణంగా వివరించారు. ఇందులో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ పరధిలోని చరబండ రాజు నగర్, రాజు కాలనీ, హరిజన బస్తీ, అంబికా కాలనీ, దాసరి బస్తీ, గౌడ బస్తీ, మందుల బస్తీ, కుమ్మరి బస్తీ , బాలానగర్ ఓల్డ్ విలేజ్‌కు సంబంధించిన 14 బూత్ కమిటీ సభ్యులతో జరిగిన బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. బూత్ కమిటీ సభ్యులు స్థానిక నాయకుల సహకారంతో ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షమా పాలలను ప్రజలకు తెలియజేయాలని తద్వారా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తనకు కేటాయించిన మెజారిటీ ఓట్లు సాధించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు సైనికులవలే పనిచేయాలన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మందడి సుధాకర్ రెడ్డి , టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గులాబీ గూటికి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టోను ప్రజల మేనిఫెస్టో అని, తొమ్మిదిన్నరేండ్లుగా ఇచ్చిన హామీలు అమలు చేసి, ఇవ్వని హామీలను కూడా ఆచరణలోకి తెచ్చిన సీఎం కేసీఆర్ ఈ మేనిఫెస్టోలోని హామీలను వందశాతం అమలు చేస్తారని ప్రజలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ కాగ్రెస్ సీనియర్ నాయకుడు సంపత్ గౌడ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే వివేకానంద సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ కండువా కప్పుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చిన మేనిఫెస్టో అన్నారు. ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాకు విజయం చేకూర్చే మేనిఫెస్టో ఇది అని, అలాగే గులాబీ జెండా కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హట్రిక్ విజయం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు బిక్షపతి గౌడ్, జాయింట్ సెక్రటరీ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపి రెడ్డి, సీనియర్ నాయకులు పరమేశ్వర్ గౌడ్, రమేష్, సత్యా రామ్, బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనికి చెందిన ఫ్రోబెల్స్ గార్డెన్ హై స్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా తమ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ ఇందుమతి, అడ్మినిస్ట్రేటి వ్ ఇన్‌చార్జ్ వినూత్న, హెడ్ మిస్ట్రెస్ వికాసిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ ఉత్సవాలను ఫ్రోబెల్స్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు .కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం కాకుండా విద్యార్థి సర్వతోముఖాభి వృద్ధికి ఫ్రోబెల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాల కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయటంలో ఫ్రోబెల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాలది అందె వేసిన చెయ్యి అన్నారు.



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో నెలకొల్పినటువంటి అమ్మవారి మండపం వద్ద, నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీరామాంజనేయ యువజన సంఘం చైర్మెన్ కె.యం. ప్రతాప్ విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కూకట్‌పల్లిలోని వద్దేపల్లి రాజేశ్వర్ రావ్ క్యాంపు కార్యాలయంలో ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావుని, ప్రత్యేక అహ్వానితులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన లంగటి నరేందర్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వర్ రావు నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ గల కార్యకర్తలను గుర్తించడం బీజేపీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్ రెడ్డి, రామకృష్ణ చారి, విక్కీ శ్రీనాథ్, రామకృష్ణ చారి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బిజినెస్

ఆర్ఎంఎస్ఐని మరింత విస్తరిస్తాం



- ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోగలం
- నష్టాలను తగ్గించగల ప్రణాళికలు వేస్తాం
- ఆర్ఎంఎస్ఐ సస్టైనెబిలిటీ ఎస్వీపీ పుష్పేంద్ర వెల్లడి

హైదరాబాద్ : గ్లోబల్ డిజాస్టర్ రిస్క్ మేనేజ్‌మెంట్ టెక్ దిగ్గజ సంస్థ ఆర్ఎంఎస్ఐ గ్రూపును మరింత విస్తరించనున్నట్లు ఆ సంస్థ సస్టైయినిబిలిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పుష్పేంద్ర జోహరి తెలిపారు. నోయిడాలోని కార్యాలయాన్ని మరో అంతస్తును పెంచుతున్నామన్నారు. కొత్తగా 500 మంది ఉద్యోగులను తీసుకోనున్నామని చెప్పారు. హైదరాబాద్‌ని హైటెక్స్‌లో వాతావరణంలో మార్పులపై జరిగిన జియోస్మార్ట్ ఇండియా సమావేశానికి హాజరైన జోహరి మీడియాతో మాట్లాడారు. ఆర్ఎంఎస్ఐ విస్తరణ ప్రణాళికలు కొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా మిడ్‌ల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. తమ వ్యాపారాలను కొత్త కోణాల్లో తీసుకెళ్లడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇందుకోసం టెలికం, లార్జ్ మ్యాపింగ్ కంపెనీలతో కలిసి పని చేయనున్నామన్నారు.

"ఆర్ఎంఎస్ఐ ప్రాథమికంగా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలను అంచనా వేస్తుందన్నారు. నోయిడా కేంద్రంగా పని చేస్తోన్న మా సంస్థ హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో కార్యాలయాలను కలిగి ఉందన్నారు. ఆర్ఎంఎస్ఐలో ప్రపంచవ్యాప్తంగా 5వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే 3వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. మరో వెయ్యి మంది నోయిడాలో ఉన్నారు. విదేశాల్లో వెయ్యికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. 40 దేశాలతో కలిసి పని చేస్తున్నాం. నోయిడా, హైదరాబాద్, డెహ్రాడూన్‌లో అభివృద్ధి కేంద్రాలను కలిగి ఉన్నాం. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్, మిడిల్ ఈస్ట్, బహ్రేన్‌లో అనుబంధ సంస్థలతో జియోస్పాటికల్ రంగంలో రాణిస్తున్నాం" అని జోహరి తెలిపారు. ఆర్ఎంఎస్ఐ క్రాపాలిటిక్స్ సబ్సిడీసంస్థ వ్యవసాయ పరిష్కారాలను అందిస్తుందని జోహరి తెలిపారు. ఈ తరహా స్టార్టప్ సంస్థను ఏర్పాటు చేయడం దేశంలోనే తొలిసారి అని పేర్కొన్నారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మేబిలైన్ న్యూయార్క్ 'బ్రేవ్ టాక్'

నవతెలంగాణ - హైదరాబాద్

కళాశాల ప్రారంభించినప్పటి నుండి సగానికి పైగా మొదటి సంవత్సరం కళాశాల విద్యార్థులు (54శాతం) తరచుగా ఆందోళన చెందుతున్నారు. వీరిలో 60శాతం మంది సహాయం కోసం నిపుణులను ఆశ్రయించారు. దానికి బదులుగా వారి స్నేహితుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రపంచంలోని హ్యాష్ 1 మేకప్ బ్రాండ్ అయిన మేబిలైన్ న్యూయార్క్, బ్రేవ్ టాకు రూపొందించడానికి ది జెడ్ ఫౌండేషన్ (జేఈడీ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈసందర్భంగా ఎల్ ఓరియల్ ఇండియా మెబిలైన్ న్యూయార్క్ అండ్ ఎన్ వైఎక్స్ ప్రొఫెషనల్ మేకప్ జనరల్ మేనేజర్ జీనియా బస్తానీ మాట్లాడుతూ... మేబెల్ లైన్ న్యూయార్క్ మానసిక ఆరోగ్యం కోసం ఎంతో గొప్పగా కృషి చేస్తోందన్నారు. మేబిలైన్ బ్రేవ్ టుగెదర్ ప్రారంభించినప్పటి నుండి తమ లక్ష్యం మానసిక ఆరోగ్య సంభాషణల గురించి బిడియపడడాన్ని నిర్వీర్యం చేయడం, తమ 1:1 హెల్ప్ లైన్ ద్వారా అందరికీ ఉచిత మద్దతును అందుబాటులో ఉంచడమన్నారు. మేబిలైన్ న్యూయార్క్ ప్రచారకర్త అనన్య బిర్లా ది బ్రేవ్ టుగెదర్ ట్రాక్ను కూడా పరిచయం చేస్తారు. ఈసందర్భంగా అనన్య బిర్లా మాట్లాడుతూ... ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం రోజున మేబిలైన్ న్యూయార్క్ బ్రేవ్ టు గెదర్ ప్రచారం కోసం ఒక ట్రాక్ను ప్రారంభించడం పట్ల తాను చాలా థ్రిల్గా ఉన్నానన్నారు. మానసిక క్షేమం అనేది తనలో లోతుగా ప్రతిధ్వనిస్తుందన్నారు. ప్రపంచ స్థాయిలో మనం దానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని తాను నమ్ముతున్నానన్నారు. ఈ ట్రాక్ ద్వారా తాను మానసిక ఆరోగ్యం ముఖ్యమైన సమస్యలపై దృష్టి సారించాలని, దాని చుట్టూ ఉన్న ముఖ్యమైన సంభాషణకు సహకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు.

నైట్ లైఫ్ అనుభవాన్ని తీసుకురానున్న అబ్జల్యూట్, సన్బర్న్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచపు హ్యాష్ 10 మ్యూజిక్ ఫెస్టివల్, ఆసియా ప్రీమియర్ ఈడీఎం ఫెస్టివల్గా ప్రసిద్ధి చెందిన సన్బర్న్ తన మూడేళ్ల అనుబంధానికి కొనసాగింపుగా, దేశంలోని యువతకు సంతోషకరమైన అనుభవాలు అందించడం కోసం అబ్జల్యూట్ గ్లాస్వేర్ మరోసారి సంసిద్ధమైంది. 6 మంది గ్లోబల్ ఆర్టిస్టులు, ప్రపంచ ప్రసిద్ధ డిజెలతో 10కి పైగా నగరాల్లో నిర్వహించనున్న 24 ప్రదర్శనలతో పాటుగా గోవాలో ఈ ఏడాది డిసెంబర్ 28 నుండి 31 వరకు జరిగే ప్రపంచ-ప్రసిద్ధ సంగీత ఉత్సవానికి సహ-సమర్పక భాగస్వామిగా అబ్జల్యూట్ గ్లాస్వేర్ స్ఫూర్తి నింపనుంది. ఈసందర్భంగా పెర్నోడ్ రికార్డ్ ఇండియాలో ఇంటర్నేషనల్ బ్రాండ్స్ మార్కెటింగ్ హెడ్గా ఉన్న పుల్కిత్ మోడీ మాట్లాడుతూ... ఈ సంవత్సరపు అతిపెద్దదైన, అనేకమంది ఎదురుచూస్తున్న మ్యూజిక్ ఫెస్టివల్స్ సన్బర్న్ ఒకటిగా ఉంటోందన్నారు. అలాంటి కార్యక్రమం వెనుక ఉండడాన్ని తాము గొప్పగా భావిస్తున్నామన్నారు. యువత కోసం మరింత ప్రగతిశీలమైన, సమ్మిళిత, బేషజాలు లేని ప్రపంచం సృష్టించాలనే తన దార్శనికతలో భాగంగా, ఈ సంవత్సరం సన్బర్న్ కొన్ని అసాధారణ అనుభవాలను అబ్జల్యూట్ గ్లాస్వేర్ సిద్ధం చేసిందన్నారు. ఈ సాంస్కృతిక సంభాషణల్లో ముందంజలో ఉన్నందుకు, నైట్ లైఫ్ భవిష్యత్తును, స్వేచ్ఛా వ్యక్తీకరణ ప్రపంచాన్ని నిర్మిస్తున్నందుకు తాము గర్విస్తున్నామన్నారు.

జాయ్ లైట్ ఫెస్టివ్ లైట్లను ఆవిష్కరిస్తోన్న ఓరియెంట్ ఎలెక్ట్రిక్

నవతెలంగాణ - హైదరాబాద్

వైవిధ్యమయంగా 2.8 బిలియన్ యుఎస్ డాలర్ల సికె బిర్లా గ్రూప్ లో భాగంగా ఉన్న ఓరియెంట్ ఎలెక్ట్రిక్ లిమిటెడ్, దీపావళి ప్రకంపనాత్మక సాంప్రదాయాలు, వైభవోపేతమైన పండుగ సంబరాలచే స్ఫూర్తిని పొంది తన పండుగ లైట్ల జాయ్లైట్ శ్రేణిని పరిచయం చేస్తోంది. ఈసందర్భంగా ఓరియెంట్ ఎలెక్ట్రిక్ లిమిటెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ ధావన్ మాట్లాడుతూ... తాము మన దేశంలో దీపాల పండుగ సాంస్కృతిక గుర్తింపు, గణనీయతను అర్థం చేసుకుంటామన్నారు. అత్యంత ఆనంద దాయక "మైన దీపావళి సంబరాల కోసం సకాలంలో ఇప్పుడే జాయ్లైట్ పండుగ లైట్లను ప్రవేశపెడుతున్నామన్నారు. భారతదేశంలో తయారైన ఈ లైట్లు, వినియోగదారులకు ఉన్నత నాణ్యత, బ్రాండెడ్ పండుగ లైట్లను కలిగియుండే అవకాశాన్ని అందిస్తూ ఏ అమరికలోనైనా సరే, పండుగ చక్కదనాన్ని పెంపొందించడానికి చాలా చక్కగా సరిపోతాయన్నారు. తమ బహుముఖమైన శ్రేణి, వివాహాలు, విందులు, ఇతర ప్రత్యేక వేడుక సంబరాల వంటి వైవిధ్యమైన వేడుకలకు సరిపోయేలా ఉంటూ తన సర్వశ్రేష్టతను దీపావళికి అతీతంగా విస్తరించుకుంటుందన్నారు.

తెలుగులో 'ఖామోష్ అదాలత్ జారీ హై' టెలిప్లే

నవతెలంగాణ - హైదరాబాద్

వైవిధ్యమైన నటుడు, రచయిత, దర్శకుడు సౌరభ్ శుక్లా గతంలో ఆర్థర్ మిల్లర్, జాన్ ఒస్బోర్న్, విజయ్ టెండూల్కర్, గిరీష్ కర్నాడ్ నాటకాలలో ప్రధాన పాత్రలతో తన కళాత్మక జీవితాన్ని వేదికపై ప్రారంభించారు. ఆ తర్వాత ఎన్నో డ్రామాలు, మూవీల్లో నటించి అలరించారు. తాజాగా అతను 'ఖామోష్ అదాలత్ జారీ హై' థియేటర్ ప్లేలో నటించి, డ్రామాలపై తన మక్కువను మరోసారి నిరూపించుకున్నారు. ఇప్పుడు ఈ జీ థియేటర్ టెలి కన్నడ, తెలుగులో అందుబాటులోకి వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, టెలిప్లే ద్వారా మరింత వైవిధ్యమైన ప్రేక్షకులకు చేరువవుతున్నందుకు చాలా సంతోషంగా వుందన్నారు.

ఏథర్ కనెక్టర్‌కు బిఐఎస్ ఆమోదం

న్యూఢిల్లీ : దేశంలో తేలికపాటి విద్యుత్ వాహనాల కోసం చార్జింగ్ స్టాండర్డ్‌గా ఏథర్ అభివృద్ధి చేసిన కనెక్టర్‌కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆమోదం లభించింది. దేశంలోనే తొలిసారిగా దేశీయంగా అభివద్ధి చేసిన ఎసి, డిసి కంబైన్డ్ ఛార్జింగ్ కనెక్టర్‌కు గుర్తింపు దక్కిందని పేర్కొంది. ఇది లైట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రపంచంలోనే మొట్టమొదటి కంబైన్డ్ ఛార్జింగ్ కనెక్టర్ ప్రమాణమని ఏథర్ పేర్కొంది.

ఎన్నికల పండుగ

- బతుకమ్మ, దసరా కానుకల జోరు
- దీపావళికీ ఇదే తంతు
- నిన్నటి వరకు వినాయక... ప్రస్తుతం దేవి నవరాత్రుల జాతర
- పండుగల పేర పరోక్షంగా ప్రలోభాలు
- ఓటర్లకు వివిధ రూపాల్లో గాలమేస్తోన్న అభ్యర్థులు
- ఈసీ నిఘా కండ్లు కప్పి పంపిణీకి ఏర్పాట్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి (మేకల కృష్ణ)

ప్రతి ఏటా పండుగలు ఆయా సీజన్లలో వస్తుండటం సహజంగా జరిగే ప్రక్రియ.. కానీ.. ఈ సీజన్‌లో ఎన్నికల పండుగకూడా కలిసిరావడం విశేషం. వినాయక, దేవీ నవరాత్రుల ఉత్సవాలు, బతుకమ్మ, దసరా, దీపావళి పండగలన్నీ ఎన్నికల వేళలో రావడంతో పండగే పండగ అన్నట్టుగా జోరు కనిపిస్తోంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు అనేక రకాల ఆఫర్లు పెడుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏదో ఒక రూపంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో లీడర్లున్నారు. నగదు, నగలు, కానుకలు, చీరలు, మద్యం, మాంసం ఇలా అనేకం పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈసీ నిఘా పెట్టి ఎంత తనిఖీ చేసినా అనేక మార్గాల్లో వీటిని తరలిస్తూ పంపిణీ చేస్తుండటం గమనార్హం.



దేవీ నవరాత్రి ఉత్సవాల ఖర్చులు భరిస్తున్న లీడర్లు

సాధారణంగా గణేష్, దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆయా కాలనీల అసోషియేషన్లు, యువజన సంఘాలు ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహిస్తాయి. వేడుకలకు అయ్యే ఖర్చులు తలా ఇంత చందాల రూపంలో వసూలు చేసి భరిస్తుంటారు. ఈ సారి వినాకయ చవితి సందర్భంగా విగ్రహానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు టోకెగా కవర్లలో పెట్టి పంపిణీ చేశారు. దుబ్బాక, సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆశావహులందరూ పోటీ పడి విగ్రహాల ఏర్పాటుకు డబ్బులిచ్చారని తెలిసింది. దేవీ నవరాత్రి ఉత్సవాలకు అభ్యర్థులు డబ్బులిచ్చి యువతను, కాలనీ వాసుల్ని ఆకట్టుకుంటున్నారు. ఫౌండేషన్ల పేరిట డబ్బులు కవర్లలో పెట్టి నిర్వాహకులకు అందజేస్తున్నారు. విగ్రహాల వద్దకు పూజలకు హాజరై పొలిటికల్ మైలేజీ పొందుతున్నారు. అన్నదానం పేరిట జరిగే కార్యక్రమాలకు హాజరవుతూ ఖర్చులు అభ్యర్థులే ఇచ్చిపోతున్నారు.

బతుకమ్మ, దసరా కానుకలు

బతుకమ్మ పండగ ఊరూవాడా జరుగుతోంది. దసరా పండగకు కూడా సన్నద్ధమవుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఖరీదైన చీరలు పంచి మహిళల్ని ఆకర్షించేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు పోటీలు పడుతున్నారు. వెండి, బంగారం నగలు పంపిణీ చేసేందుకు నమ్మకమైన ఎస్ఎహెచ్ గ్రూపు లీడర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. బతుకమ్మ చీరల పంపిణీ ఆగిపోయినందున ఖరీదైన చీరల్ని కొనుగోలు చేస్తున్నారు. కొందరేమో చీరలు, బట్టలు కొనేందుకు డబ్బులిస్తున్నారు. టిఫిన్ బాక్సులు, గృహోపకరణాలు, టీవీలు, సెల్‌ఫోన్స్, వంట వస్తువుల్ని కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దసరా పండగ రోజున ఇంటింటికీ కిలో మటన్, చికెన్‌తో పాటు మద్యం సీసాలు అందజేసేందుకు బూత్ కమిటీల వారీగా బాధ్యతలు అప్పజెప్పి, సరఫరాకూ అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిసింది. పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్, మెదక్, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, నర్సాపూర్ నియోజకవర్గాలతో పాటు సిద్ధిపేట నియోజకవర్గంలోనూ తాయిలాలు ఇచ్చేందుకు అభ్యర్థులు సిద్ధం చేసుకుంటున్నారు. దసరాకే కాదు దీపావళి పండుగ కూడా ఎన్నికల వేళ ఉండటంతో తాయిలాలిచ్చి ప్రచారం చేయాలని చూస్తున్నారు.



పలుకుబడిని బట్టి ఎమౌంట్, గిఫ్టులు

ఎన్నికలొచ్చినందున ఇప్పటి వరకు అసంతృప్తి నాయకుల్ని మచ్చిక చేసుకునేందుకు అభ్యర్థులు బేరసారాలు నడిపారు. రోజువారి ఖర్చులు కూడా చెల్లిస్తున్నారు. ప్రధానమైన రెండు రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో ప్రచారానికి కదలాలంటే ఖర్చులు ఇవ్వాల్సిందే అన్నట్టుగా నడుస్తోంది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులకు ప్రజల్లో ఉన్న పలుకుబడిని బట్టి ఖర్చులకు డబ్బులిస్తున్నారు. దేనికైనా అదనంగా డబ్బులు చెల్లిస్తే తప్ప కదలని పరిస్థితి ఉందని ఓ పార్టీకి చెందిన కీలక నాయకుడు తెలిపారు. కొన్నిచోట్ల రెబల్ అభ్యర్థులు కూడా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలైన జహీరాబాద్, అందోల్‌లో కూడా పోటీ పడి ప్రలోభాలకు గురిచేస్తూ భారీ ఎత్తున తాయిలాలిస్తున్నారు.

మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, కర్నాటక, ఏపీ, ఒడిశా, బీహార్ ఇతర రాష్ట్రాల నుంచి వలసొచ్చి కంపెనీల్లో ఉపాధి పొందుతున్నారు. పారిశ్రామిక వాడల్లో నివాసముంటున్నందున వీరికి ఓటు హక్కు కల్పించారు. ఓటు హక్కు ఉన్న వలస కార్మికులకు రవాణా ఖర్చులతో పాటు పండగ కోసం నగదు, వస్తువులు కూడా ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గాల వారీగా ఓటు హక్కు ఉన్న వలస కార్మికుల్ని పోలింగ్ బూతు వారీగా జాబితా తయారు చేశారు.

మీకు రూ.6,016 పింఛన్

- వికలాంగులకు మంత్రి కేటీఆర్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టటం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి గెలిచి అధికారంలోకి వచ్చాక వికలాంగుల పింఛన్‌ను రూ.6,016కు పెంచుతామని ఆయన హామీనిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'వికలాంగుల కృతజ్ఞత' సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే వికలాంగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకూ వారి కోసం తమ ప్రభుత్వం రూ.10,300 కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. మొత్తం 2.25 లక్షల వాహనాలను వికలాంగులకు అందజేశామని వివరించారు. వారికి వినికిడి యంత్రాలను పంపిణీ చేయటంతోపాటు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. గుజరాత్‌లో వైకల్య శాతాన్నిబట్టి పింఛన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లో వికలాంగులకు కేవలం రూ.200 పింఛన్ మాత్రమే వస్తోందని చెప్పారు. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితి ఇలా ఉంటే... కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇక్కడికొచ్చి లేని పోని అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

అరణ్య భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్‌లోని అరణ్య భవన్(అటవీశాఖ ప్రధాన కార్యాలయం)లో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్ ఆర్ఎం. డోబ్రియల్, ఉన్నతాధికారులు సువర్ణ, సునీతా భగవత్, రామలింగం, సైదులు, అధికారుల సతీమణులు వినీతా డోబ్రియాల్, సంగీత, కిరణ్, పీకే.జా, సీబీ.మాలసి, రంజితారెడ్డి, శర్మపాండే, ఇతర అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌వి అసంబద్ధపు వ్యాఖ్యలు

- మంత్రి సింగిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రాష్ట్రంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అవినీతి, కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఆయన చేసివన్నీ అసంబద్ధపు వ్యాఖ్యలంటూ కొట్టిపారేశారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో సింగిరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గతంలో బోఫోర్స్ కుంభకోణంతో తన తండ్రి రాజీవ్ గాంధీ అధికారం కోల్పోయిన విషయాన్ని రాహుల్ మరిచారా..? అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రూ.23 లక్షల మంది రైతులకు తమ ప్రభుత్వం రూ.13 వేల కోట్లను మాఫీ చేస్తే... అసలు రుణమాఫీయే జరగలేదంటూ కాంగ్రెస్ అగ్రనేత మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు.

మరో ముగ్గురికి బీఆర్ఎస్ బీ-ఫామ్‌లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి గురువారం మరో ముగ్గురు అభ్యర్థులు బీ-ఫామ్‌లను అందుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి... సీఎం కేసీఆర్ వాటిని అందజేశారు. దీంతో ఇప్పటి వరకూ ఆ పార్టీ నుంచి బీ-ఫామ్‌లు అందుకున్న వారి సంఖ్య 107కు చేరింది.

ఢిల్లీ మద్యం కేసులో సిసోడియా కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన మనీశ్ సిసోదియాకు కోర్టులో మళ్లీ ఊరట లభించలేదు. ఆయనకు విధించిన జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. నవంబరు 22 వరకు కస్టడీ కొనసాగుతుందని న్యాయస్థానం పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీశ్ సిసోడియాను సీబీఐ ఫిబ్రవరి 26న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ తరవాత ఆయన జైలు శిక్ష కూడా అనుభవించారు. అరెస్టు అయినప్పటి నుంచి ఆయన కస్టడీలోనే ఉన్నారు. సిసోదియాను నిరవధికంగా జైల్లో ఉంచలేమని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కాంలో డాక్యుమెంట్లను తనిఖీ చేయాలని నిందితుల తరపు న్యాయవాదులను కోర్టు ఆదేశించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం, మనీలాండరింగ్ కేసుల్లో వేర్వేరుగా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ల తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. తాజాగా ఢిల్లీ కోర్టు ఈ కేసు విచారణను వాయిదా వేస్తూ.. నవంబరు 22 వరకు కస్టడీని పొడిగించింది.

ఎన్ఈపీని రద్దు చేయాలి

- పౌర సంఘాల డిమాండ్

చెన్నై : కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన వివాదాస్పద జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ను రద్దు చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'ఎన్ఈపీ నుంచి విద్యను కాపాడాలి' పేరుతో చెన్నైలోని లయోలా కాలేజీలో కాన్ఫరెన్సును ఏర్పాటు చేశాయి. 36 పౌర సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. విద్యా మంత్రిత్వ శాఖను పక్కకు బెట్టి రాష్ట్రపతి అధ్యక్షతన ఉన్నత స్థాయి రాష్ట్రీయ శిక్షా ఆయోగ్‌ను ఏర్పాటు చేయటంపై పౌర సంఘాలు కేంద్రం తీరును విమర్శించాయి. ఈ సమావేశానికి కేరళ ఉన్న విద్య మంత్రి ఆర్. బిందు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్ఈపీ విద్యా విధానం విషయంలో కేంద్రం అనుసరించిన తీరును ఆమె విమర్శించారు. దీనిపై అధ్యయనం జరగలేదన్నారు. తమిళం, తెలుగు, మళయాలం, కన్నడ, ఒడియా భాషలు కేవలం రూ.29 కోట్లు నిధులను పొందాయని డీఎంకే ఎమ్మెల్యే తిరువళవర్ తెలిపారు. ఈ సమావేశానికి యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జె. గాంధీ రాజ్ అధ్యక్షత వహించారు. విద్యావేత్త అయేషా నటరాజన్, ఆర్థికవేత్త వెంకటేశ్ ఆత్రేయ, రచయిత అద్వాన్ దీక్షన్య, ఇతరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణతోసహా త్వరలో నాలుగు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టులు, 12 ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఈసీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. ఎఫ్‌సీఐ, ఏఏఐ, పీఐబీ, ఎయిర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్యరోగ్య శాఖ, ఆర్టీసీ, పౌరసరాఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్, వార్తల సేకరణ కోసం ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. వీరంతా నవంబర్ ఏడవ తేదీలోగా ఫారం-12 డీ రూపంలో దరఖాస్తు చేయాలి. కాగా, కొత్త ఓటర్లకు నెలాఖరు నుంచి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరగనుంది. ఈఏడాది రెండు విడతలుగా ఓటర్ల జాబితా ప్రకటించారు. 2023 జనవరి నుంచి కొత్తగా 40 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జనవరి ఒకటి నుంచి 27 లక్షల 50వేలకు పైగా ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి తపాలా శాఖ ద్వారా ఓటర్ల చిరునామాలకే పంపించారు. ఆ తర్వాత కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి సంబంధించిన గుర్తింపు కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే ఆర్డర్ చర్యలు తీసుకున్నారు. మిగిలిన వారి కార్డుల ముద్రణ పూర్తి చేసి పంపిణీ చేయనున్నారు.

నేడు బీజేపి పార్లమెంటరీ పార్టీ బోర్డు భేటీ

- మొదటి జాబితాలో 60 నుంచి 70 సీట్లు ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ఎంపిక కసరత్తు తుది దశకు చేరింది. నేడు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి బీజేపీ పార్లమెంటరీ పార్టీ బోర్డు(సీఈసీ) భేటి కానుంది. దీన్ దయాళ్ మార్గ్‌లోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సీఈసీ భేటి కానుంది. ఈ భేటిలో ప్రధాని మోడీ, పార్టీ అధ్యక్షుడు నడ్డా, పార్లమెంటరీ పార్టీ బోర్డు సభ్యులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్, లక్ష్మణ్ తదితరులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకోనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం అభ్యర్థుల జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. 119 స్థానాలు ఉన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు 60 నుంచి 70 మందితో కూడిన మొదటి జాబితా విడుదల చేసే అవకాశముంది. ఇందులో పార్టీ సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలకు చోటు కల్పించనున్నారు.

మరోవైపు బీజేపి పార్లమెంటరీ పార్టీ భేటి నేపథ్యంలో గురువారం బీజేపి రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం జరిగింది. బీజేపి రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాశ్ జవదేకర్ నివాసంలో సమావేశమైంది. తుగ్లక్ రోడ్డు 2లోని జవదేకర్ నివాసంలో మధ్యాహ్నం 1 గంట నుంచి 4 గంటల వరకు సాగింది. ఈ భేటీలో రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్, అధ్యక్షులు కిషన్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ మెంబర్ కె. లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ఎన్నికల సహ ఇంచార్జ్ సునీల్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్రంలోని 119 స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. సాయంత్రం పలు దఫాలుగా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో రాష్ట్ర కోర్ కమిటీ భేటీ అయింది. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన తుది జాబితాపై చర్చించింది. భిన్న అభిప్రాయాలు, క్లిష్టంగా ఉన్న స్థానాలపై నడ్డాల పలు మార్పులు చేర్పులు సూచించినట్లు తెలిసింది. దీని ఆధారంగా నేడు ఉదయం 11 గంటలకు మరోసారి నడ్డాతో రాష్ట్ర కమిటీ భేటి కానున్నట్టు సమాచారం. ఈ భేటిలో తుది జాబితా రూపొందించి, సాయంత్రం జరిగే పార్లమెంటరీ పార్టీ బోర్డు భేటీలో ఈ జాబితాకు ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది.

వచ్చే నెలలో కుల సర్వే సమాచారం బహిర్గతం

- బీహార్ సర్కారు నిర్ణయం

పాట్నా : ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కుల సర్వే(జాతి ఆధారిత్ గణన) సంబంధించిన సామాజిక ఆర్థిక సమాచారాన్ని బహిర్గతం చేయడానికి బీహార్ సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేంద్రంలోని బీజేపీని రాజకీయంగా ఎదుర్కోవటానికి, హిందూత్వకు కౌంటర్‌గా ఈ గణాంకాలను వ్యూహాత్మకంగా వినియోగించటానికి బీహార్ సీఎం నితీశ్ కుమార్.. ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్‌ను ఇటీవల రెండు సార్లు కలిసినట్టు తెలిపాయి. " సామాజిక ఆర్థిక సమాచారంతో పాటు కుల సర్వే సమాచారాన్ని ప్రభుత్వం శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెడుతుంది. భవిష్యత్తులో తీసుకోబోయే తదుపరి కార్యాచరణ గురించి ఇందులో చర్చ జరగనున్నది" అని జేడీయూ అధికార ప్రతినిధి, బీహార్ మాజీ మంత్రి నీరజ్ కుమార్ అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఇది కీలక మలుపు కానున్నదని ఆయన చెప్పారు. కుల సర్వేకు సంబంధించిన సమాచారాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడతామని నితీశ్ సర్కారు గతవారమే స్పష్టం చేసిన విషయం విదితమే. బీహార్ సర్కారు నిర్వహించిన ఈ కులగణన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు వచ్చే ఏడాది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇది చర్చకు వచ్చే అవకాశం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

మంచిర్యాలలో ఎఎంపిఎల్ సర్వీస్ కేంద్రం ఏర్పాటు



హైదరాబాద్ : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రయివేటు లిమిటెడ్ (ఎఎంపిఎల్) తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని రాష్ట్రంలోని మంచిర్యాలలో ప్రారంభించింది. దీంతో ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అసాధారణ రీచ్, సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగించనుందని ఎఎంపిఎల్ ఇడి రాజీవ్ సంఘ్వీ తెలిపారు. 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో అశోక్ లేలాండ్‌కు చెందిన అన్ని రకాల వాహనాలకు సర్వీసింగ్‌ను అందించనుందన్నారు. అశోక్ లేలాండ్ వాహనాలకు ఉన్న అతిపెద్ద డీలర్లలో ఒకటైన ఆటోమోటివ్.. వందకు పైగా సర్వీసు స్టేషన్ల విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.

హైదరాబాద్ రియాల్టీ అమ్మకాల్లో 30% వృద్ధి

నైట్‌ఫ్రాంక్ వెల్లడి

హైదరాబాద్ : నగరంలో రియాల్టీ రిజిస్ట్రేషన్లలో వృద్ధి చోటు చేసుకుందని నైట్‌ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో నగరంలో రికార్డు స్థాయిలో 30 శాతంగా వృద్ధి చోటు చేసుకుందని పేర్కొంది. తాజా నివేదిక ప్రకారం 2022 సెప్టెంబర్‌లో 4,766 రిజిస్ట్రేషన్లు నమోదు కాగా, ఈ ఏడాది అదే నెలలో 6,185 రిజిస్ట్రేషన్లు జరిగాయని వెల్లడించింది. వీటి మొత్తం ఆస్తుల విలువ రూ.3,378 కోట్లుగా ఉంది. విలువ పరంగా గతేడాదితో పోలిస్తే 42 శాతం పెరిగింది. నివాస గృహాల మార్కెట్‌లో హైదరాబాద్ జిల్లాతో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలను పరిగణలోకి తీసుకుంది.

ఇంటి వద్ద నుంచే 30 నిమిషాల్లోనే పసిడి రుణం

న్యూఢిల్లీ : ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ ఇటీవల ఆవిష్కరించిన ముత్తూట్ ఫిన్‌కార్ప్ వన్ ద్వారా కేవలం 30 నిమిషాల్లో ఇంటి నుండి లేదా బ్రాంచ్‌లో బంగారం ఋణాలను పొందవచ్చని ఆ సంస్థ తెలిపింది. ఇదే తరహాలో ఎంఎస్ఎంఇలకు కూడా అప్పులు ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమ యాప్‌లో డిజిటల్ గోల్డ్, ఎన్‌సీడీ వంటి పెట్టుబడి ఉత్పత్తులను సైతం అందిస్తున్నట్లు వెల్లడించింది.

సామ్‌సంగ్ నుంచి కొత్త ఎ05 స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు సామ్‌సంగ్ గురువారం గెలాక్సీ ఎ సీరిస్‌లో గెలాక్సీ ఎ05ను విడుదల చేసింది. క్వాల్‌కోమ్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్, 12జిబి ర్యామ్‌తో దీన్ని ఆవిష్కరించింది.

నవంబర్ 1 వరకూ చంద్రబాబుకు రిమాండ్



రాజమహేంద్రవరం : స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌ను నవంబర్ 1 వరకూ ఏసీబీ న్యాయస్థానం పొడిగించింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సెంట్రల్‌జైలులో ఆయన 40 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉన్నారు. గురువారంతో రిమాండ్ గడువు ముగియడంతో చంద్రబాబును జైలు అధికారులు వర్చువల్‌గా ఏసీబీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని ఏసీబీ న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. తన భద్రత విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని న్యాయమూర్తి చంద్రబాబుకు సూచించారు. చంద్రబాబు రాసే లేఖను తనకు పంపించాలని జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులను ప్రశ్నించారు. మెడికల్ రిపోర్టులను ఎప్పటికప్పుడు కోర్టుకు సబ్‌మిట్ చేయాలని ఆదేశించారు. అనంతరం రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చారు. లీగల్ ములాఖత్‌ను పెంచాలని, రోజుకు మూడు ములాఖత్‌లు ఇవ్వాలని చంద్రబాబు తరుపు న్యాయవాదులు ఎసిబి కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు.